


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 30-10-2025 పేజీలు: 16


# నగరాన్ని కుదిపేసిన "మొంథా"..!

- "మొంథా"ఉగ్రరూపం...!
- అతలాకుతలం గా విశాఖ సుందర నగరం
- "మొంథా"తుఫాను బీభత్సం
- చెరువులుగా మారిన రహదారులు
- నీట మునిగిన జనావాసాలు
- నేలకూలిన పాత ఇళ్లు
- భారీగా కూలిన వృక్షాలు
- జనజీవనం అస్తవ్యస్తం
- అప్రమత్తమైన అధికారులు
- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు



2వ పేజీలో

# మధుంవాడలో బెల్ట్ షాపుల జో!




- విచ్చలవిడిగా ఏరులై పారుతున్న మద్యం
- 24/7 అందుబాటులో బెల్ట్ షాపులు
- రాత్రి,పగలు తేడా లేకుండా దర్జాగా అమ్మకాలు
- నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపుల నిర్వహణ
- ఎక్సైజ్ శాఖ మెతక వైఖరి
- చోద్యం చూస్తూ కూర్చున్న పీఎంపాలెం పోలీసులు
- సీపీ దృష్టి సారించాలని స్థానిక ప్రజలు వినతి

3వ పేజీలో

## మొంథా తుఫాను బీభత్సం పై
# మాజీమంత్రి కన్నబాబు సమీక్ష



- వైసిపి అధ్యక్షులు, సమన్వయకర్తల తో సమావేశం
- నేటి నుండి బాధితుల ను పరామర్శించనున్న వైకాపా నేతలు

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖలో మొంథా తుఫాను బీభత్సం సృష్టించిన నేపద్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్,మాజీమంత్రి కురసాల కన్నబాబు

(తరువాయి 2వ పేజీలో)



# తుఫాను ప్రభావ ప్రాంతాల్లో జీవీఎంసీ త్వరితగతిన చర్యలు

**-జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ దృష్ట్యా విశాఖలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు , గాలులకు తలెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో జీవీఎంసీ యంత్రాంగం సఫలమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పూర్తి సహాయక చర్యల్లో నిమగ్నమై తమ విధులను నిర్వహించారని, అలాగే జీవీఎంసీ సిటీ ఆపరేషన్స్ సెంటర్ నుండి ఉన్నతాధికారులు నిరంతరం పరిస్థితులను పరిశీలిస్తూ దిగువ స్థాయి అధికారులకు సూచనలు,

(తరువాయి 6వ పేజీలో)

# నేడు విద్యాసంస్థలకు సెలవు

**విశాఖ సిటీ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** విద్యాసంస్థలలో మొంథా తుఫాను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, నిర్వాసితులకు వసతి కల్పించిన కారణంగా ఉమ్మడి జిల్లాలో గల అన్ని విద్యాసంస్థలకు 30వ తేది గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని అధికారులు ప్రకటన విడుదల చేశారు.

# నగరాన్ని కుదిపేసిన "మొంథా"..!



(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖలో 'మొంథా' తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. నగరంలో అనేక ప్రాంతాలలో ఈ ప్రభావం కనిపించింది.మూడు రోజుల తుఫాను ప్రభావం నగరాన్ని అతలాకుతలం చేసింది.మొదటి రెండు రోజులలో భారీ వర్షాలు, ఈదురు గాలులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.మూడో రోజు మాత్రం పెద్దగా ప్రభావం లేనప్పటికీ చెదురు మధురు వర్షాలు అయితే పడ్డాయి. మొదటి రెండు రోజులలో నగరంలోని అనేక ప్రాంతాల్లో భారీ చెట్లు నేలకొరిగిపోతూ రోడ్లు మూసుకుపోయాయి. ఎంవీపీ కాలనీ, సీబీఎం కాంపౌండ్, ఆరిలోవా, డాబా గార్డెన్స్ వంటి ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. వెంటనే చర్యలు ప్రారంభించిన జీవీఎంసీ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చెట్లను నరికి, రోడ్లను క్లియర్ చేశారు.జీవీఎంసీ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ప్రతి జోన్‌లో రెస్క్యూ టీములు చురుకుగా పనిచేయాలని ఆదేశించడంతో యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది పని చేశారు ఇప్పటివరకు నగర పరిధిలో 55 పునరావాస కేంద్రాలు, అలాగే 20 క్విక్ రెస్పాన్స్ టీములు ఏర్పాటుచేశారు. ప్రస్తుతం నగరంలో 29 జెసిబీలు, 82 స్ప్రేయర్లు, 64 ఫాగింగ్ మిషన్లు, 26 పవర్ రంపాలు, 15 జనరేటర్లు, 108 కమ్యూనికేషన్ పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చారు.





**హుదూద్ ను గుర్తు తెచ్చిన 'మొంథా' తుఫాన్..**

ఈదురు గాలులతోపాటు భారీ వర్షాలతో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేసిన 'మొంథా' తుఫాన్ హుదూద్ ను గుర్తుకు తీసుకువచ్చింది. అక్టోబర్ నెలలోనే టిట్లీ తుఫాను అలాగే హుదూద్ తుఫాను లు వచ్చాయి. ఇప్పుడు అదే అక్టోబర్లో 'మొంథా' తుఫాన్ కూడా ప్రజలపై విరుచుకుపడింది. ఈ తుఫాను దాటికి మొదటి రెండు రోజుల్లో తీవ్ర ప్రభావం చూపించింది. భారీ చెట్లు చాలా వరకు నేల కూలిపోయాయి.ఈ చెట్లు రోడ్లకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కూడా కలిగింది. అయితే అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం జరిగింది.ఇప్పటికే ప్రభుత్వం జిల్లా యంత్రాంగాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్ లు ముందస్తుగా సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలను తీసుకున్నారు.దీనికితోడు ప్రజాప్రతినిధులు కూడా అధికారులకు తోడుగా నిలిచి ఈ తుఫాను కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరిగింది.

**చెరువులను తలపించిన రహదారులు..**

తుఫాను కారణంగా భారీ వర్షాలు పడటంతో నగరంలోని పలు రహదారులు చెరువులను తలపించాయి.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి.సుమారుగా అన్ని రహదారులు వరుసపు నీటితో నిండిపోయాయి.వాహనాలు వెళ్లేందుకు వీలుకాని పరిస్థితి ఏర్పడింది.కొన్నిచోట్ల మోకాళ్ళ లోతు నీరు నిల్వ ఉంటే మరికొన్ని చోట్ల నడుము లోతు వరకు వర్షపు నీరు రహదారులపై చేరుకుంది.దీంతో ప్రజలు అవస్థలు పడ్డారు. అత్యవసర పరిస్థితిలో బయటకు రావడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మురికివాడ ప్రాంతాలలో అయితే పరిస్థితి మరింత దయనీయంగా మారింది.అక్కడికి వెళ్లి ఎందుకు అధికార యంత్రాంగం కూడా నానా ఆవస్థలు పడింది.

**ఇళ్లల్లోకి చేరిన మురుగునీరు...**

భారీ వర్షాల కారణంగా కాలువలు పొంగడంతో మురుగనీరు నివాస ప్రాంతాలలోకి చొచ్చుకు వచ్చింది. ఇళ్లల్లోకి ఈ మురుగునీరు రావడంతో స్థానికులు అవస్థలు పడ్డారు.దీనికి తోడు తోకపురుగులు కూడా మురుగునీటిగా కలిసి ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల కాలువలు పొంగి పొరలి ఆ మురుగునీరు జనావాస ప్రాంతాలలోకి చేరుకుంది. మురుగు కాలవలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తే ఈ పరిస్థితి ఉండేది కాదు.అలా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది.



**కూలిన ఇళ్లు, విరిగిపడిన కొండ చర్యలు..**

తుఫాన్ కారణంగా నగరంలో కొన్ని ప్రాంతాలలో పాత ఇళ్లు కూలిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ వర్షాల కారణంగా కొండ వారి ప్రాంతాలలో నివసించే వారు కూడా అవస్థలు పడ్డారు.కొండ చర్యలు విరిగిపడటంతో ఇబ్బందులు పడ్డారు. 32 వ వార్డులో సుమారు నాలుగు ఇళ్లు కూలిపోవడం జరిగింది. అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అలాగే నగరంలో మరికొన్ని ప్రాంతాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయి. హోర్డింగులు కూడా కూలాయి.అయితే అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం కలగలేదు.కొంతమేర ఆస్తి నష్టం మాత్రం జరిగింది.



**తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు..**

తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు పర్యటించారు.ప్రజలకు ధైర్యం చెప్పారు.భారీ వర్షాల కారణంగా ఎవరు కూడా ఇల్లు వదిలి బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితి అయితే మాత్రం బయటికి రావాలని లేకపోతే ఇంట్లోనే ఉండాలని పేర్కొన్నారు.మంత్రుల నుంచి ఎంపీల వరకు అలాగే ఎమ్మెల్యే నుంచి కార్పొరేటర్ల వరకు ప్రతి ఒక్కరు తమ తమ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ప్రజలను మరింత అప్రమత్తం చేశారు.అవసరమైన వారికి సహాయం చేయాలని అధికారులను ఆదేశించారు.కొందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**యుద్ధ ప్రాతిపదికన చర్యలు..**

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తుఫాన్ కారణంగా ఏర్పడే పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలను చేపట్టింది.రాష్ట్రంలో ప్రతి జిల్లా అధికారులకు అలాగే అక్కడ ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు జారీ చేశారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితి తెలుసుకుంటూ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరిగింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికార యంత్రాంగం రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి క్షేమ సమాచారం తెలుసుకుంటూ, అవసరమైన వారికి సహాయం చేస్తూ అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేసింది.

## మొంథా తుఫాను బీభత్సం పై మాజీమంత్రి కురసల కన్నబాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ జిల్లాలో మొంథా తుఫాన్ వరద ప్రభావిత ప్రాంతాల గురించి మరియు పార్టీ కమిటీల నిర్మాణం గురించి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.తీసుకోవలసిన జాగ్రత్తలు,సహాయం పై చర్చించారు. ఇప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలతో నేతలు నగరంలో విధ్వంసం కు గురైన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మాజీమంత్రి కురసల కన్నబాబు పాల్గొని వైస్సార్ సీపీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ గుడివాడ అమర్నాథ్ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు,విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీ చిన్న శ్రీను, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి నియోజవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్,తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ,మొల్లి అప్పారావు గారు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఎస్.ఇ .సి సభ్యులు సతీష్ వర్మ,పీలా వెంకట లక్ష్మీ,హెచ్.ఐ ఫారుకి,రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్,ద్రోణంరాజు శ్రీనివాస్,చెన్న జానకిరామ్,కార్పొరేటర్లు బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ, మహమ్మద్ ఇమ్రాన్,బిపిన్ కుమార్,జోనల్ యువజన విభాగం ప్రెసిడెంట్ అంబటి శైలేష్, జిల్లా పార్టీ కమిటీ అధికార ప్రతినిధులు ఆల్ఫా కృష్ణ,పళ్ళ దుర్గ,మంచ నాగమల్లేశ్వరి,హరి కిరణ్ రెడ్డి,జిల్లా అనుబంధ కమిటీ అధ్యక్షులు బోణీ శివ రామ కృష్ణ,నీలి రవి సనపల రవీందర్ భరత్,శ్రీదేవి వర్మ,శంకర్ బత్తుల ప్రసాదు,మార్కెండేయులు,బొండా ఉమామహేశ్, సకలబత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన మొంథా ప్రత్యేక అధికారి

– వసతులు సౌకర్యాలపై ఆరా



**విశాఖ సిటీ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుఫానుతో నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు,ఈదురు గాలులు హెచ్చరికలు నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్. యం.సత్య పద్మ గారు మంగళవారం పరిశీలించారు.తుఫాన్ తీవ్రత ప్రభావిత ప్రాంతాలైన తోటగురువు,చిన గదిలీ, అరిలోవ,మరికవలస, ఏరియా లో పునరావాస కేంద్రాలలో వసతులు,సౌకర్యాలను తహసిల్దార్ పౌలు.కిరణ్ తో కలిసి సందర్శించారు.

అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తుఫాన్ కారణంగా వీస్తున్న ఈదురు గాలులు,వర్షాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతీ అధికారి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ డ్యాం తాత్కాలికంగా మూసివేత..!

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



మొంథా తుఫాను నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో తుఫాను విపత్తు హెచ్చరికలతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సీపీ శంఖబ్రత బాగ్చి సూచనల మేరకు పెందుర్తి పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో,పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో ప్రవేశాన్ని తాత్కాలికంగా నియంత్రించారు.అప్రమత్తంగా ఉండదుగా ప్రమాద సూచనలు బోర్డు లు పెందుర్తి పోలీసులు ఏర్పాటు చేశారు. వాటిని ఏర్పాటు చేసినప్పటికి, డ్యాంను చూడటానికి భారీ సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుండటాన్ని గమనించిన పోలీసులు, డ్యాం వైపు వెళ్లే అన్ని మార్గాల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, అక్కడికి రాకుండా ప్రజలకు అవగాహన కల్పించి వెనక్కి పంపించారు.తుఫాను పరిస్థితుల్లో ముందస్తుగా తీసుకున్న ఈ భద్రతా చర్యలతో అనేక ప్రమాదాలు నివారించబడ్డాయని, పోలీసుల చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.



# మధురవాడలో బెల్ట్ షాపుల జోరు..!



**మధురవాడ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మధురవాడ ప్రాంతంలో బెల్ట్ షాపులో జోరు మరింత పెరిగింది.వైన్ షాపులు కంటే వీటి సంఖ్య ఇక్కడ ఎక్కువగా ఉంది. నిర్దేశిత సమయములో అమ్మకాలు చేస్తారు కానీ బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలు మందుబాబులకు అందుబాటులో ఉంటాయి. విషయం తెలిసిన ఎక్సైజ్ శాఖ పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. ఇక స్థానిక పోలీసులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు చోద్యం చూస్తూ కూర్చుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాపుల నుంచి ఎక్సైజ్ శాఖకు అలాగే పోలీసులకు మామూళ్లు వెళ్తూ ఉండటంతో బెల్ట్ షాపుల వైపు అసలు చూడడం లేదు.వైన్ షాపులో అమ్మే ధరలకంటే రెండింతలు ధర పెంచి బెల్ట్ షాపు రూపం లో రాత్రి.. పగలు తేడా లేకుండా మద్యం దుకాణ లోనే బెల్ట్ పేరుతో విక్రయిస్తున్నారు. దీనికి తోడు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా బెల్ట్ షాపు నిర్వాహకులకు అండదండలు అందిస్తూ ఉండటంతో వీరి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. 24 గంటలు మద్యం బెల్టు షాపుల ద్వారా అందుబాటులో ఉండటంతో మందుబాబులు సమయం తో పని లేకుండా అక్కడకు క్యూ కడుతున్నారు. రాత్రి వేళలో మందుబాబులు బెల్ట్ షాపులలో మద్యం సేవించి వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల వల్ల వీరే కాకుండా ఎదుటి వాహనదారులు అలాగే పాదచారులు కూడా ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు అనేకంగా ఉన్నాయి.. ఈ ప్రమాదాల ద్వారా కొందరు క్షతగాత్రులుగా మారుతుంటే మరికొందరు మృతి చెందుతున్నారు. మధురవాడ పరిసర ప్రాంతాలలో 24/7 పాల దుకాణాలు కన్నా ఇప్పుడు మందుల దుకాణాలు అందుబాటులో మందు బాబులకు మద్యం అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు అనుమతులు ఇచ్చింది. మధురవాడ, కొమ్మాది, కార్ షెడ్, మారికవలస పరదేశీపాలెం తదితర ప్రాంతాలలో ఉన్న మద్యం దుకాణాల వద్ద మద్యం దుకాణాలు అనధికారికంగా పుట్టగొడుగుల్లా వెలిసాయి. మద్యం దుకాణం వేళల్లో మద్యం దుకాణాలలో మద్యం విక్రయించగా మద్యం దుకాణాలు మూసేసిన సమయాలలో ఆ దుకాణాలలో యదేచ్చగా మద్యం ఏ సమయంలో అయ్యిన అందుబాటులో ఉంటుంది. ఈ ఏడాది విజయదశమి, గాంధీ జయంతి ఒకే రోజు రావటం, గాంధీ జయంతి కి మద్యం దుకాణాలు తెరవ కూడదు అనే నిబంధనలకు మద్యం దుకాణాలను తెరవకుండా పాన్ దుకాణాలలో భారీగా మద్యం విక్రాయించారు. విశాఖలో అసలు ఎక్సయిజ్ శాఖ ఉందా లేదా అనే అనుమానం కలిగే విధంగా ఉండటంతో పాన్ దుకాణాలలో ఒక పాన్ అమ్మే విధంగా మద్యం అమ్ముతున్న ఎటువంటి చర్యలు ఉండటంలేదనేది నాణుడి. వీధికో బెల్ట్ దుకాణాలు వెలిసి పాల పేకెట్లు అమ్ముతున్న విధంగా మద్యం అమ్ముతున్న ఎక్సయిజ్ శాఖ సిబ్బంది కానీ, స్థానిక పోలీసులు కానీ పట్టించుకోకపోవటంతో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్న పోలీసులు వ్యవహారిస్తున్న తీరుపై మహిళలు, ప్రజా సంఘాల సభ్యులు పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు. భారీగా ముడుపులు అందటం వల్ల లేక ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్లే చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూర్చే మద్యం దుకాణాలు, బెల్ట్ దుకానాలపై వైపు చూడకుండా కళ్ళు మూసుకుంటున్నారని పోలేసులే సహకరించే విధంగా ఉంటున్నారని విమర్శిస్తున్నారు. మధురవాడ పరిధిలోని ఉన్న వైన్ షాపులన్నీ ఒక సిండికేట్ గా ఏర్పడి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఆ షాపులు పక్కనే బెల్టు షాపులను తెరిపిస్తున్నారు. కొందరు వైన్ షాపు యజమానులు తమ షాపు పక్కనే బెల్ట్ షాప్ ఓపెన్ చేసి 24 గంటలు ఆ షాపు నడిపిస్తూ అక్కడ రెండింత ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఈ విషయం ప్రజలకు తెలుసు అలాగే పోలీసులకు తెలుసు అదే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు కూడా తెలుసు. ఆయన



ఎవరు కూడా బెల్ట్ షాపుల జోలికి వెళ్లడం లేదు. బెల్ట్ షాపులు ఓనర్లు అలాగే వైట్సప్ ఓనర్లు కొన్నిచోట్ల ఒక్కరే కావడంతో అక్కడ వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మధురవాడ పరిధిలో జరిగే చాలా రోడ్డు ప్రమాదాలు ఈ బెల్టు షాపులలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే జరిగాయని వెల్లడవుతుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక పోలీసులు బెల్ట్ షాపులపై దాడులు చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీవారి పుష్ప యాగానికి విశాఖ పూలు



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

తిరుమల శ్రీవారికి ఈ నెల 30న నిర్వహించనున్న పుష్ప యాగానికి విశాఖ నుంచి పెద్ద సంఖ్యలో పూలు తిరుమల కి పంపించారు. శ్రీవారి సేవకులు హిమాంశు ప్రసాద్ నేతృత్వంలో ఆయన సొంత నిధులతో పాటు పుష్ప యాగానికి అవసరమైన కలువ, తామర, సంపంగి, మల్లె వంటి పువ్వులను భక్తుల నుంచి కూడా సేకరించారు. వీటిని టీటీడీ కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం శ్రీవారి చిత్ర పటం వద్ద ఉంచారు. శ్రీవారి సేవకులు పాల్గొని పువ్వులు వరుస క్రమంలో ఉంచగా పూజారిచేత సంకల్పం చేయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ స్థానిక సలహా మండలి చైర్మన్ శ్రీ సి వి పట్టాభిరామ్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం పువ్వులను తిరుమలకి పంపించారు. శ్రీ వారి పుష్ప యాగానికి పువ్వులు సమకూర్చిన వారిని అభినందనలు తెలిపారు.

## తుఫాన్ తాకిడికి పంట పొలాలు నేలమట్టం



**తగరపువలస, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా భీమునిపట్నం మండలం సింగనబంద గ్రామపంచాయతీలో కోతకు వచ్చిన వరిచేను పంటలు నీట మునిగాయి. పంటలు పంటలు చేతికి వచ్చిన టైంలో ప్రకృతి తుఫాన్ రూపంలో నాశనం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారిని ఆదుకోవాలని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

# విద్యుత్ పునరుద్ధరణ సమీక్ష లో ఎస్‌పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్

**విశాఖపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యల్లో భాగంగా తిరుపతి నుండి ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్ బుధవారం విశాఖ లోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి విచ్చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ కార్యక్రమాలను ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో, కార్పొరేట్ కార్యాలయం నుండి అవసరమైన సమన్వయ సహకారం అందించేందుకు చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ ఆదేశాల మేరకు శివశంకర్ విశాఖపట్నం చేరుకున్నారు. ఇప్పటికే ఏపీఎస్‌పీడీసీఎల్ నుంచి సుమారు 1,500 మంది అధికారులు, సిబ్బంది తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు. సీఎండీ శివశంకర్, ఏపీఈపీడీసీఎల్ డైరెక్ట డి. చంద్రం, టి. వనజ, సీజీఎం వి. విజయలలిత, ఎస్ఈ సురేఖ తదితరులతో సమావేశమై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన మెటీరియల్ సరఫరా, మద్దతు చర్యలపై సమీక్షించారు.



ఈపీడీసీఎల్ డైరెక్టర్ల తో సమీక్షిస్తున్న ఎస్ పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్

# హాస్టల్ భవనాలను పరిశీలించిన ఉప కులపతి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ బుధవారం విశ్వవిద్యాలయంలో పలు భవనాలను తనిఖీ చేశారు. గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో భవనాలు, రక్షణ గోడలు పరిస్థితి, హాస్టల్స్ ఇతర భవనాల పరిస్థితిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా టి ఎల్ ఎన్ సభా మందిరానికి వెళ్లి అక్కడ ప్రహరీ గోడలు, భవనం తదితర అంశాలు పరిశీలించారు. విశ్వవిద్యాలయ రక్షణ గోడలు ఎక్కడ దెబ్బతినకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎస్ కే డి హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్ రూములు పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించారు. ఈ పర్యటనలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, డీన్ కె. శ్రీనివాసరావు, సిహెచ్ ఆశ ఇమ్మానియేల్ రాజు, ఇంజనీర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the Genetal Public that the **Orginal Title Deed viz, Registered Sale Deed No 2314/1996 dated 25.11.1996 and R Patta No.99 (Plot No.3038, RS.No.77 Extent of area 107 Sq.Yds.) dated 31.10.1988** deposited with **State Bank of India, HLC-2, Visakhapatnam,** in respect of the property described under "Schedule" of this notice and belongs to **Smt.Gondesi Sridevi,** W/o Appala Reddy is lost/misplaced in the Bank's records. If any person(s) has notice/ possession of the above said Original Title Deeds, is requested to return the same to Bank within 7 days from the date of this publication, otherwise the Bank will take steps to issue Certified Copy of the title deed in lieu of the Original to the property owner:

**SCHEDULE OF THE PROPERTY**

All that residential building bearing D.No.8-96 in the total vacant site measuring 107 Sq. Yds or 89.46 Sq.Mts in R Patta No.99, Plot No: 3038 in RS No.77 of Pedagantyada, Gajuwaka in Greater Visakhapatnam Municipal Corporation Limits in the Registration Sub District of Gajuwaka and in the registration district of Visakhapatnam **bounded as follows: East:** Road, **South:** 3037, **West:** Road and **North:** Road.

**ASSISTANT GENERAL MANAGER,**

**SBI**

**STATE BANK OF INDIA, HOME LOAN CENTRE-2 VISAKHAPATNAM (18241)**




# వర్షాకాలంలో వైద్య సిబ్బంది ప్రమత్తంగా ఉండాలి

**: డీఎంఅండ్ హెచ్ వో జీవనరాణి**



రామభద్రపురం, అక్టోబరు 29(మేజర్ న్యూస్: జిల్లాలో ఇటీవల భారీగా వర్షాలు కురుస్తుండడంతో వైద్యశాఖ సిబ్బంది అప్రమత్తం ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి జీవనరాణి సూచించారు. మండల పరిధిలో ఉన్న బూసాయవలస ముంచర్ల వలసగ్రామంలో బుధవారం ఆమె పర్యటించి అతిసార రోగులతో మాట్లాడారు. బుధవారం ప్రబలిన అతిసార అనే సూర్య వార్తవెలువడిన కథానికి స్పందించి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటురోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాని కోరారు. అలాగే పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అంటురోగాలకు దూరంగా ఉంచవచ్చునని తెలిపారు. ముఖ్యంగా ఇంటి పరిశర ప్రాం తాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మంచినీటి పథకాలకు ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలన్నారు. దోమలు నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముంచ్చర్లవలస, బూసాయవలలో ఎంత మందికి ఈ డయేరియా సోకిందన్నదానిపై ఆరికతోట వైద్యాధికారి అపర్ణతో మాట్లాడారు. ఈ డయేరియా విజృంభించకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆరికతోట పీహెచ్సీని తనిఖీ చేశారు. మందులపై ఆరా తీసి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరికతోట పీహెచ్సి ఫార్మాసిస్టు పొట్టా కిశోర్. స్టాఫ్ నర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# శిధిలావస్థ పాఠశాలలు సందర్శన

**- డేంజర్ జోన్ లు ఏర్పాటు చేసినలి ఎంఈఓలు.!**



**మెరకముడిదాం, అక్టోబరు 29, మేజర్‌న్యూస్:** "మోంత' తుఫాన్ కారణంగా మండలంలోని శిథిలావస్థకు చేరి పాడుబడిన మరియు బలహీనమైన భవనాలు ఉన్న పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు బుధవారం సందర్శించారు . ప్రమాదకరమైన భవనాలను గుర్తించి వాటి చుట్టూ 'రెడ్ రిబ్బన్' కట్టి 'డేంజర్ జోన్స్' అనగా ప్రమాదకర ప్రాంతాలు గా ఏర్పాటు చేశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల భద్రత కోసం, ఈ డేంజర్ జోన్‌లను ఏర్పాటు చేయాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో ఎం ఏ ఓ లు చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు తో పాటు, సి ఆర్ ఎం టి శంకరరావు, మెసెంజర్ ఉగాది పాల్గొన్నారు.

# మండలంలో పంట నష్టం సర్వే అంతా ఫాల్స్.!

**- మండలంలో 152 ఎకరాల్లో పంట నష్టంగా అంచనా దెబ్బ**

**- 117 రైతులను గుర్తించామన్న ఏ. ఓ శ్రావణీ తేజ.!**



**మెరకముడిదాం, అక్టోబరు 29, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం మండలం లో ఇటీవల మొంతా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు మండలం మొత్తం మీద 152.7 ఎకరాలలో పంట నష్టం వాటిల్లు నట్లు మెరకముడిదాం మండల వ్యవసాయ అధికారిణి శ్రావణి తేజ తెలిపారు. 27 గ్రామాలలో 117 మంది రైతులు కు గానూ 152.7 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లునట్లు గ్రామ వ్యవసాయ వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాలో తేలిందన్నారు. ఈ అంచనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఏ. ఓ తెలిపారు. గ్రామాలు వారీగా పంట నష్టం జరిగిన గ్రామాలు వివరాలు ఎకరాల్లో ఇలా ఉన్నాయి. మెరకముడిదాం- 4 , బుదారాయవలస-5 , గర్భాం -17 , గొల్లలవలస- 8 ,గాతాడ- 8 ,గరుగుబిల్లి- 9 , చినబంటుపల్లి - 3.5 వాసుదేవపురం- 1.5 సింగవరం- 0.40 శివందరవలస మరియు మ్రవలసలో-2 భీమవరం- 9, శాతంవలస- 5 రాచగుమ డాం - 5 ఊటపల్లి- 5 పూతిక వలస 4.2 దశమంతపురం- 0.80 శ్యామాయవలస - 2 గొట్టిపల్లి - 2 ఇప్పలవలస - 0.30, బిల్లలవలస - 4.4 కొండలావేరు - 5 బాదాం - 8 భగీరథపురం - 8 యాడిక - 6 సిరిదేవి పురం - 5 ఎంరావివలస - 7, గ్రామాల్లో మొత్తం 152.7 ఎకరాల్లో,117 మంది రైతులుకు సంబంధించిన వరి పంటకు నష్టం వాటిల్లునట్లు గ్రామ వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారన్నారు. ఈ 152.7 ఎకరాలు కన్నా సంఖ్య పెరగ వచ్చునని తెలియజేస్తూ, తుఫాను అనంతరం వి ఎ ఎ లు పంట పొలాలు లోకి వెళ్లి క్షుణ్ణంగా పంట పరిశీలన చేస్తారన్నారు. ఇప్పుడు చేస్తున్నది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమే నని ఏ ఓ శ్రావణీ తేజ తెలిపారు.

**- వరి పంట సర్వే అంతా ఫాల్స్**

ఇదిలా ఉండగా తుఫాను వల్ల నష్టం పోయిన రైతులు యొక్క పంట పొలాలు అంచనా వేయటంలో వ్యవసాయ అధికారులు అంచనా దెబ్బ కొట్టారు. కట్టే - కొట్టే - తెచ్చే అన్నచందంగా వ్యవసాయ అధికారులు కారులు సర్వే గుడ్డిగా చేశారని విమర్శలు వస్తున్నాయి. ఏదో ఒక రిపోర్ట్ ను తయారుచేసి పై అధికారులు కు ఇవ్వాలన్న తపన తప్ప ఒక్క గ్రామంలో కూడా జరిగిన పంట నష్టం సరిగా చేసిన దాఖలాలు లేవని తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణగా చెప్పాలంటే మండల వ్యవసాయ అధికారిని విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఒకలా, మండల రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారిని కలిసి విడుదల చేసిన పత్రిక ప్రకటన వ్యత్యాసమే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. మండలంలో పంట నష్టం సర్వే అంచనా దెబ్బపై విమర్శణాత్మక కథనం రేపటి వార్తలో చూడవచ్చు.

# సమస్య వస్తే గానీ స్పందించరా...

**- రాజాపులోవ హైవేలో ఉధృతంగా ప్రవహించిన వరద నీరు**

**- అక్రమ నిర్మాణాలే కారణమని తేల్చిన అధికారులు**

**- ఎమ్మెల్యే ఆదేశాలతో గోడ నిర్మాణాన్ని కూల్చివేసిన అధికారులు**



భోగాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వెళ్లే రాజాపులోవ జాతీయ రహదారిపై వరద నీటి ఉధృతితో పలు వాహన రాకపోకలు స్తంభించి పోయాయి. ఎప్పుడు వర్షాలు వచ్చినా ఈ ప్రాంతంలో నీటి ఉధృతి కారణంగా వాహన చోదకుల సైతం తీవ్రభయాందోళనకు గురయ్యేవారు. ప్రస్తుత వర్షాలకు ఈ సమస్య మరింత తీవ్రస్థాయికి చేరుకుంది. దీనిపై నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పందించి ఆయా ప్రాంతానికి సంబంధిత అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. సమీప ప్రాంతంలోని అక్రమంగా గోడ నిర్మాణం చేపడంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని గుర్తించారు. ఇరిగేషన్ శాఖ డీఈ గోవిందరావు గోడ నిర్మాణాన్ని కూల్చేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. ఇదే క్రమంలో సమీపంలో ఉన్న చెరువుని కూడా ఆక్రమణకు గురైనట్లు పరిశీలనలో తేలింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తక్షణమే గోడ నిర్మాణాన్ని కూల్చివేసి ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దారి మరల్చారు. భవిష్యత్తులో మరోసారి ఇలాంటి పరిస్థితి ఎదురు కాకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కొలతల్లో తేడా

**- పట్టించుకోని సివిల్ సప్లై శాఖ**

**- లోటుని భర్తీ చేసేది ఎలా?**



**చీపురుపల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పౌరసరఫరాల గోడౌన్ ద్వారా డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యం బస్తాలలో మూడు, నాలుగు కేజీలు వరకు తరుగుదలతో బస్తాలు వస్తున్నా సంబంధిత సివిల్ సప్లై అధికారులు పట్టించు కోవడం లేదని రేషన్ డీలర్లు ఆరోపిస్తున్నారు. బస్తాకి ఇన్ని కేజిలు తగ్గితే ఆ లోటుని భర్తీ చేసేదెల అంటూ మెరకముడిదాం మండలం బుదరవలస గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బూర్లె వెంకట అప్పల నాయుడు బుధవారం విలేకర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని గోదాము ద్వారా సరఫరా అవుతున్న బియ్యం బస్తాలలో బియ్యం తరుగుదల మూడు నుంచి నాలుగు కేజీల వరకు ఉంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా డీలర్ల పై పెత్తనం చేస్తున్నారంటు ఆయన ఆరోపించారు. తరుగుదల కోసం ప్రశ్నిస్తే నచ్చితే తీసుకువెళ్లండి లేకుంటే మానేయండి అంటూ సంబంధిత అధికారులు డీలర్లను బెదిరిస్తున్నారని ఆయన వాపోయారు. వాస్తవంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయం మేరకు ఎమ్మెల్సి పాయింట్లు నుండి డీలర్లకు అవసరమైన బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన కాటాల ద్వారా తూకం వేసుకొని తీసుకు వెళ్ళవల్సి ఉంది. కానీ దానికి భిన్నంగా చీపురుపల్లి ఎమ్మెల్సి పాయింట్ అధికారులు వ్యవహారిస్తున్నారని అప్పలనాయుడు ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలో డీలర్ల సంఘాలు ఉన్నప్పటికీ జరుగుతున్న మోసాలను పట్టించుకోవట్లేదని ఆయన అవవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫుడ్ కార్పొరేషన్ నుంచి వస్తున్న బియ్యం బస్తాలను తూకం వేయకుండా లారీ నుండి లారీకి బస్తాలను అన్లోడింగ్ చేస్తూ సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను వికలాంగుడు అయినప్పటికీ అధికారుల చర్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి బుధవారం గోదాము ఇంచార్జ్ కె సన్యాసినాయుడిని ప్రశ్నించగా గత నాలుగు రోజులుగా గోడౌన్లో ఏర్పాటుచేసిన తూనిక యంత్రం మరమ్మత్తులకు గురి కావడంతో ప్రైవేటు తూనిక యంత్రం ద్వారా డీలర్ల ఇష్టపూర్వకం మేరకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు సకాలంలో నిత్యవసర సరుకులు అందజేయుటకు ప్రైవేటు తూనిక యంత్రాలు ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఎటువంటి అక్రమాలు జరగలేదని వివరించారు.

# కూటమిపాలనలో ఇంటింటికి రేషన్ కట్.. ఇంటింటికి మద్యం హిట్..

**– కార్యకర్తల రక్షణకే డిజిటల్ బుక్**

**– పక్షపాత రహిత పాలన జగన్ కే సాధ్యం**

**: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**

నరసన్నపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం పోతయ్యవలస గ్రామం లో పోతయ్యవలస – గోపాలపెంట క్లస్టర్ పరిధి, మాకివలస గ్రామం లో మాకివలస –కిల్లాం క్లస్టర్ పరిధి "రచ్చబండ" (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నాయకులు , ప్రజలు , విద్యార్థులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు తీసుకున్న నిర్ణయాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు . ఇంటింటికి వెళ్లి రేషన్ ఇచ్చే పథకం ఆపేసి ఇంటింటికి మద్యం సరఫరా చేసే పథకం ప్రారంభించిన చంద్రబాబు ను వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.పార్టీలో కార్యకర్తలకు పెద్ద పేట వేసి రాబోయే మన ప్రభుత్వం లో కార్యకర్తల ద్వారా పాలన చేస్తామని, గతంలో కార్యకర్తలకు జరిగిన నష్టాన్ని అధినేత జగన్ గుర్తించారని, కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత రాబోయే వైసిపి ప్రభుత్వ పాలనలో లభిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల వరకే పార్టీలని అందరికీ సంక్షేమాన్ని అందించడమే ధ్యేయంగా, పక్షపాతరహిత పాలన అందించిన



ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, అవినీతి లేని పాలనతో ప్రజలకు మంచి చేశారన్నారు. గ్రామ కమిటీలు త్వరగతిన పూర్తిచేసి కేంద్ర కార్యాలయం కి పంపించాలని కోరారు . కార్యకర్తలకు కూటమి నాయకుల ద్వారా గాని అధికారులు ద్వారా గాని ఎలాంటి అన్యాయం జరిగినా , అక్రమాలు జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని సూచించారు , ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, మండల అధ్యక్షులు లుకలాపు రవి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మద్దు కృష్ణారావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు,రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల అరవింద్ , జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు అరవల సుధాకర్ , మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి భరత్,సర్పంచ్ రావాడ మోహన్ , ఎండ కృష్ణవేణి మండల ప్రత్యేక ఆహ్వానితుడు యళ్ళ కృష్ణన్నాయుడు , ఎంపిటిసి గదిలి మల్లేశ్వరరావు ,యళ్ళ అప్పల నాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ రువ్వ వాసుదేవరావు రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , చల్ల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోండి

**– నీలకంఠపురం పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**కొత్తూరు, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ ధాటికి గురైన పంట పొలాలను పాతపట్నంనియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం పరిశీలించారు. మండలం లోని నీలకంఠ పురం పంట పొలాలను పరిశీలించారు.తుపాన్ దాటికి వరి , ప్రత్తి, పంట పొలాలను పరిశీలించారు.నీట మునిగి పోయిన పంట పొలాల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులను ఓదార్చారు.పంటలు పూర్తిగా దెబ్బతినడం వల్ల చేతికి వచ్చే పంటలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు దెబ్బతినడం వల్ల పెట్టుబడులు చేతికి వచ్చే అవకాశం లేదని రైతులు వాపోయారు.అధికారులు తక్షణమే తుపాన్ నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆమె వెంట వైసీపీ నేతలు గండివలస ఆనందరావు, మఠం పూర్ణ, తీర్లంగి కృష్ణమోహన్, వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే..



**నరసన్నపేట, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం సుసరాం తంపర పొలాలలో నీటి మునిగి వరి పొలాలను, నష్టపోయిన పంట పొలాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని, వ్యవసాయ అధికారుల పరిశీలన అనంతరము నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు.నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం చెల్లించే పరిహారం పంట నమోదు ప్రక్రియను త్వరతిగతిన పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.పోలాకి మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతామైన పోలాకి మండలం ప్రియాగ్రహారం నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు , మాజీ సర్పంచ్ లావేటి కృష్ణ , మండల వ్యవసాయ అధికారి చిరంజీవి , మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నరసన్నపేట, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** జలుమూరు మండల కేంద్రంలో బాలికల వసతి గృహంలో తుఫాన్ కారణంగా కూలిపోయిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరిశీలించారు. మిగిలిన గోడ నాణ్యతను అధికారులు పరిశీలించిన అనంతరము పునర్నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వసతి గృహంలో అంతా కలియతిరిగి, విద్యార్థుల సదుపాయాలపై ఆరా తీశారు. వసతి గృహంలోని నేల భావిని పరిశీలించి బాగు చేయించాలని సూచించారు. అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ,తహశీల్దార్ , ఎంపీడీవో , మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు , పిఎసిఎస్ చైర్మన్ దుంగ స్వామిబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, మునికోటి దాంబాబు ,బగ్గు గోవిందరావు , అక్కాజోస్యుల దత్తుబాబు,రెడ్డి జయరాం , మునికోటి గంగాధర్ , గొలివి బాలకృష్ణ , కూటమి నాయకులు, కార్యకర్తలు,మండల అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.






## మెంథా తుపానుతో 2025 హెక్టార్లలో పంటకు నష్టం

**– జిల్లాలో 4801 మంది రైతులు ప్రభావితం**

**– వరి పంటకే అధిక నష్టం**



**శ్రీకాకుళం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** 'మెంథా తుపాను' కారణంగా జిల్లావ్యాప్తంగా వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. తుపాను వల్ల పొలాల్లో నీరు నిలవడం, ఈదురు గాలుల కారణంగా మొత్తం 2,025 హెక్టార్లలోని పంట దెబ్బతింది. ఈ విపత్తు కారణంగా సుమారు 4,801 మంది రైతులు ప్రభావితమైనట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, జిల్లాలోని 13 మండలాల్లోని 120 గ్రామాల్లో పంట నష్టం సంభవించింది. నీట మునిగిన/దెబ్బతిన్న పంటల్లో ప్రధానంగా వరి పంటకే అధిక నష్టం జరిగింది. మొత్తం దెబ్బతిన్న 2,025 హెక్టార్లలో 2,021 హెక్టార్లు వరి పంట కాగా, కేవలం 5 హెక్టార్లు మాత్రమే ఇతర పంటలు ఉన్నాయి.

**– నష్టం జరిగిన ప్రాంతాలు పంట దశ వివరాలు ఇలా ఉన్నాయి**

**ఇచ్ఛాపురం:** ఈ మండలంలో అత్యధికంగా 1,118 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఇక్కడ 2,963 మంది రైతులు ప్రభావితమయ్యారు. ఈ పంట ప్రస్తుతం గింజ పడుతున్న దశలో ఉంది.

**పాతపట్నం:** ఇక్కడ 168 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 320 మంది రైతులు ప్రభావితమయ్యారు.

**నందిగాం:** 150 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 302 మంది రైతులు ప్రభావితమయ్యారు.

**వజ్రపుకొత్తూరు:** ఇక్కడ 213 హెక్టార్లలో పంట దెబ్బతిని, 372 మంది రైతులు నష్టపోయారు.

**ఎచ్చెర్ల:** 6 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఈ పంట 'కర్ర దశ' నుండి 'కంకి వెలువడే' దశలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

దెబ్బతిన్న పంటల్లో అధిక శాతం 'గింజ పడుతున్న దశ'లో ఉండడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు, తుది నష్ట అంచనా తర్వాత రైతులను ఆదుకునేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## కళింగపట్నం పీహెచ్‌సీ పరిధిలో డీఎంహెచ్‌వో ఆకస్మిక పర్యటన

**శ్రీకాకుళం, అక్టోబర్ 29 మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత బుధవారం కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె బడివానిపేట, డి. మత్స్యలేశం గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను స్వయంగా పరిశీలించారు. శిబిరాల నిర్వహణ తీరును



పరిశీలించిన డీఎంహెచ్‌వో, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి, వైద్య సేవలు అందుబాటులో ఉన్న తీరు, ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. ప్రజలందరూ ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన మేయర్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మొంథా తుఫాన్ కారణంగా జివిఎంసి ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని నివసిస్తున్న వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెందుర్తి జంక్షన్ లో తాంద్రపాపారాయుడు కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జివిఎంసి అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీరం దాటినప్పటికీ ముప్పు తొలగిపోలేదని తుఫాను ప్రభావంతో విశాఖలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితి లో పలుచోట్ల పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించి వారికి అన్ని సదుపాయాలు సమకూర్చామని తెలిపారు. పెందుర్తి ఏకలవ్య కాలనీ ముంపు ప్రాంతం అయినందున వర్షపు నీరు చేరి కాలనీ లోనికి వర్షపు నీరు చేరిందని, అక్కడ నివసిస్తున్న 92 మంది ప్రజలను పెందుర్తి జంక్షన్ లో ఉన్న తాంద్రపాపారాయుడు కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించామని, వారికి వసతితో పాటు ఆహారం, తాగునీరు, మందులు అందించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఏకలవ్య కాలనీ నివాస్తులతో మాట్లాడుతూ పరిస్థితులను బట్టి అత్యవసర పరిస్థితిలో అందరూ పునరావాస కేంద్రాలకి రావాలని ఏకలవ్య కాలనీ ప్రజలకు మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగేశ్వర రెడ్డి, ఏపీడి చిరంజీవి, ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో 'వరల్డ్ స్ట్రోక్ డే

### 200మంది వైద్యులకు అవగాహనా సదస్సు




**విశాఖపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా కేజీహెచ్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పక్షవాతం వ్యాధిపై ఆంధ్రా వైద్య కళాశాల నిర్వహించిన ఈ నిరంతర వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పక్షవాతాలకు సంబంధించి అందుబాటులో ఉన్న అధునాతన చికిత్సా పద్ధతులపై పలువురు సీనియర్ నరాల వైద్య నిపుణులు వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఎంఈ కార్యక్రమ నిర్వహకుడు కేజీహెచ్‌లోని నరాల వైద్య విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపిని కూడా ఘనంగా సత్కరించారు. సుమారు 200మంది వైద్యులు హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ ప్రిన్సిపాల్, అదనపు డీఎంఈ కేవీఎస్ఎం సంధ్యాదేవితో పాటు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి (అదనపు డీఎంఈ), కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ బీవీ రమణ హాజరై మాట్లాడారు. విశాఖకు చెందిన పలువురు మహిళా న్యూరాలజిస్టులు, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, మెడిసిన్ విభాగాలకు చెందిన పీజీలు పాల్గొన్నారు.

## పాదచారుల వంతెన లేకపోవటంతోనే ప్రమాదాలు స్థానికులు ఆవేదన

- మెట్రో నుంచి అనుమతులు వచ్చిన పాదచారుల వంతెన నిర్మాణంలో ఎందుకు అలసత్వం
- జడ్పీహెచ్ పాఠశాల ఎదురుగా రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు
- మద్యం మత్తులో రోడ్డు దాటే సమయంలో ప్రమాదం





**మధురవాడ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** చంద్రంపాలెం జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల ఎదురుగా జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మద్యం మత్తులో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గమనించి లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయగా వెనుక వస్తున్న ఒక కారు మినీ వ్యాన్ ఢీ కొంది. అందులో ఒక వాహనం మద్యం సేవించి రోడ్డు దాటుతున్న సూరిబాబు (42 ) ను ఢీ కొంది. ఈ ప్రమాదం లో సూరిబాబు కి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్, కారు కారణమని సూరిబాబు సోదరుడు జీవీఎంసీ పారిశుధ్య విభాగం లో పనిచేస్తుంటాడు. అతడు మద్యం సేవించి ప్రమాద స్థలానికి వచ్చి మినీ వ్యాన్ తాళాలను తీసుకున్నాడు. జాతీయ రహదారిపై ప్రమాద స్థలంలో మినీ వ్యాన్ తీయటానికి కుదరక పోవటంతో ట్రాఫిక్ అంతరాయం అయ్యింది. అక్కడ ఉన్న పోలీస్ కాన్బేబుల్ సూరిబాబు సోదరుడిని ఎంత అడిగిన తాళాలు ఇవ్వకపోవటంతో తన వద్ద చరవానిని తీసుకుని పోలీస్ స్టేషన్ కి రమ్మని సూచించారు. మద్యం సేవించి ఉన్న వ్యక్తి పోలీస్ కాన్బేబుల్ ను పరుస పదజాలంతో దూషించశాగాడు. ట్రాఫిక్ అంతరాయం లో ఒక లారీ కారు ను తప్పించబోయి ఆ కారుని ఢీ కొంది. ఒక ప్రమాదం వల్ల ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయం వల్ల మరో ప్రమాదం జరగటం ఆ వ్యాన్ రహదారి మధ్య నుండి తొలగించటానికి కుదరకపోవటం ఆ పోలీస్ కాన్బేబుల్ కి మధ్యలో మద్యం సేవించి హల్ చల్ చేసిన వ్యక్తితో వారించటం సవాల్ అయ్యింది. ఆ ప్రాంతంలో నే పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉంది. అక్కడే ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలలో కొందరు మృతి చెందారు. గత కొద్దిరోజుల క్రితం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు మెట్రో అధికారులతో పాద చారుల వంతెన నిర్మానానికి అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. జోన్ 2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి వీలైనంత త్వరగా టెండర్లు ప్రక్రియ పూర్తిచేసి ఆరు నెలలలో పూర్తిచేస్తామని తెలిపారు. కానీ రోజులు గడుస్తున్న జోన్2 కమీషనర్ కనకమహాలక్ష్మి ఇంకా పాదచారుల వంతెన ప్రక్రియ ప్రారంభించకపోవటంలో అలసత్వం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇంకా కొన్ని ప్రాణాలు పోవటం చూస్తే కానీ పాదచారుల వంతెన నిర్మించరా అంటూ స్థానికులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. బుధవారం మద్యం సేవించి రోడ్డు దాటేందుకు యత్నించిన సూరిబాబు పాదచారుల వంతెన ఉంటే ఆ వంతెన పైనుండే వెళ్ళేవాడని గాయాలు పాలు అయ్యేవాడు కాదని వంతెన లేకపోవటమే నేడు జరిగిన రెండు ప్రమాదాలకు కారణమని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా జోన్2 కమీషనర్ పాదచారుల వంతెన నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసి ప్రమాదాలు నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తుఫాను ప్రభావ ప్రాంతాల్లో జీవీఎంసీ త్వరితగతిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను కారణంగా గత మూడు రోజుల నుండి ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులలో భాగంగా సిటీ ఆపరేషన్స్ సెంటర్ కు 229 ఫిర్యాదులు అందగా వాటిలో 224 ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజల కొరకు 79 పునరావాస కేంద్రాలను గుర్తించామని, అందులో 13 పునరావాస కేంద్రాలలో 293 మంది ప్రభావిత ప్రాంత ప్రజలను తరలించి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. అలాగే 160 చెట్లు కూలిపోగా వాటిలో 157 చెట్లను తొలగించామని, 10 వీధిలైట్లు నేల కూలగా వాటిని మరల జీవీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది పునర్ధించారని తెలిపారు. 20 భూగర్భ డ్రైనేజీ నాళాలు , వర్షాభావం వలన భారీగా 30 చోట్ల వరద నీరు నిలువ ఉన్నట్లు గుర్తించి వాటి అడ్డంకులను తొలగించి యధా స్థానానికి తీసుకొచ్చామన్నారు. నగరంలో 8 ప్రహరీ గోడలు విరిగిపోగా వాటిని తొలగించామని కమిషనర్ తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గినప్పటికీ వర్షాలు విరివిగా పడుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అలాగే అధికారులు నిరంతరం చర్యల దిశగా దృష్టి సారించి పర్యవేక్షించాలని ఆదేశించారు.తుఫాన్ తో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు కృషిచేసిన జీవీఎంసీ అధికారులు , సిబ్బందిని ఆయన అభినందించి, అన్ని వార్డుల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించే చర్యలు చేపట్టాలని, నగరాన్ని త్వరగా యధాస్థితికి తీసుకురావాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

## విద్యుత్తు పునరుద్ధరణ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం

- ఏపీఈపీడీసీఎల్ కు రూ. 10.47 కోట్ల నష్టం - పునరుద్ధరణ చర్యల్లో 7,973 మంది సిబ్బంది
- సీఎం చంద్రబాబు కు పునరుద్ధరణ పురోగతిని వివరించిన సీఎండీ పృథ్వీ తేజ్



**విశాఖపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. బుధవారం కోనసీమ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పృథ్వీతేజ్ ఇమ్మడి విద్యుత్ పునరుద్ధరణ చర్యల పురోగతిని వివరించారు. అన్ని సెక్షన్ కార్యాలయాలకు జనరేటర్లు, పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్ సాలు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వంటి అవసరమైన సామగ్రి, సిబ్బందిని ముందస్తుగా అందుబాటులో ఉంచడం వలన పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏపీఈపిడిసిఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా పరిశీలిస్తూ, తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలన్నిటిలో పర్యటించి త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ పూర్తిచేసేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. అమలాపురం డివిజన్ పరిధిలోని ఉప్పలగుప్తం, ఐనవోలు, అమలాపురం సబ్‌స్టేషన్లను సందర్శించి, జరుగుతున్న పునరుద్ధరణ పనులను సమీక్షించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై కోనసీమ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎండీ పాల్గొని పునరుద్ధరణ చర్యల స్థితిని తెలియచేసారు. మొంథా తుఫాన్ ప్రభావానికి సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో 10 కోట్ల 47లక్షల నష్టం సంభవించిందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. 7,973 మంది విద్యుత్ సిబ్బంది 523 బృందాలు గా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇందులో ప్రధానంగా ఎక్కువ నష్టం జరిగిన కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 13 టౌన్లకు 13, 67 మండలాలకు 67, 1,234 గ్రామాలకు 1,059, 13,56,415 సర్వీసు కనెక్షన్లకు 13,02,948, 33కెవి సబ్ స్టేషన్లు 255 కు 255, 33కెవి ఫీడర్లు 192 కి 192, 11కెవి ఫీడర్లు 1,147 కి 1,125, 33కెవి లైన్లు 5.43 కిలోమీటర్లకు 4.43, 11కెవి లైన్లు 76.1 కిలోమీటర్లకు 43.7, ఎల్ టి లైన్లు 45.6 కిలోమీటర్లు 29.8, 33కెవి స్తంభాలు 47 కి 46, 11కెవి స్తంభాలు 1,128 కి 806, ఎల్ టి స్తంభాలు 1,226 కి 703, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు 17,700 కు 16,822 సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. ఈ రోజు రాత్రి లోగా అన్ని గృహ విద్యుత్ వినియోగదారులకు, మిగిలిన వ్యవసాయ మరియు ఆక్వా సంబంధ వినియోగదారులకు రేపటికి విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసే దిశగా అన్ని బృందాలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్సఫార్మర్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు - కార్పోరేట్ ఆఫీసు 8331018762, కాకినాడ 9490610856, పెద్దాపురం 9493178728, జగ్గంపేట 9490610097, అమలాపురం 9490610101, రామచంద్రపురం 9493178821, నరసాపురం 7382050943, నరసాపురం 9490610151, భీమవరం 9490610143 మరియు సంభందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేసారు.




## తుఫాన్ కారణంగా తాటాకు ఇల్లు కూలిపోయిందిని

**- సమాచారం అందడంతో పర్యటించిన ఎమ్మెల్యే**

**సుందరుపు విజయకుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో గల అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో గిలకంశెట్టి లక్ష్మీ అనే మహిళ తాటాకు ఇల్లు కూలిపోయిందన్న సమాచారం అందుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ తక్షణమే అధికారులతో ఎర్రవరం చేరుకిని బాధితురాలను పరామర్శించారు. ఈ సందర్భంగా గిలకంశెట్టి లక్ష్మీతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున తుఫాను నష్టంగా నమోదు చేయించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో మరొక ఇల్లు పైన పెచ్చులు ఊడి పడిపోవడంతో ఆమెను కూడా పరామర్శించి,అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమతో... సేవతో... నిరుపేదలకు కాయకూరలు పంపిణీ

**- మొంథా తుఫాను ప్రభావంతో**

**- వైసీపీ సేవ కార్యక్రమం**

**- మనసుని తాకిన మానవతా సేవ**



అనకాపల్లి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: మొంథా తుపాన్ ప్రభావంతో నిత్యావసరాలకు ఇబ్బందులు పడుతున్న పేదవారికి, వృద్ధులకు సహాయం అందించాలనే అనకాపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ హృదయపూర్వక ఆదేశాల మేరకు ప్రేమతో%ా% సేవతో%ా% కాయకూరలు పంచి మానవతా సేవా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ యువజన విభాగం, సోషల్ మీడియా సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని మాకవరం, మామిడిపాలెం, సంపతిపురం తదితర గ్రామాల్లో నిరుపేదలకు కూరగాయలను పంపిణి చేసారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన సోషల్ మీడియా, యువజన విభాగం నాయకులు కాండ్రేగుల శ్యామ్ కుమార్ (అనకాపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు), బాధపు హరికృష్ణ (మండల యువజన విభాగం అధ్యక్షుడు), వెలుగుల కృష్ణ చైతన్య, షేక్ షెరీఫ్ (మైనార్టీ సెల్ విభాగం), యువ నాయకుడు డేని, సూరంపూడి శ్రీకాంత్ (సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్), బంగారి రేవంత్, ఆర్యసోమజుల శివకుమార్, కొత్తూరు గ్రామ సెక్రటరీ విశ్వేశ్వర చౌదరి, పిళ్ళా సత్యనారాయణ, తోటకూర మహేంద్ర రాజు, చింతల నాని, లంబ పవన్ కుమార్, బి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథ తుఫాన్ పై ప్రభుత్వం అధికారులు



**- తీసుకున్న సహాయక చర్యలు అభినందనీయంలి**

**- ఇళ్ల మరమ్మతులకు ఆర్థిక సహాయం**

**- పశుదాణాపై 50% సబ్సిడీ**

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథ తుఫాను నష్టం భగవంతుని దయవల్ల తక్కువతో బయటపడ్డామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మీడియా సమావేశంలో అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుగానే తీవ్రతను అంచనా వేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే నష్టం తగ్గిందని ప్రశంసించారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు తక్షణం స్పందించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, వారికి భోజన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు, స్వీపర్ల వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి ప్రాణనష్టాన్ని నివారించగలిగారని కొనియాడారు. రోడ్లపై చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం కలగకుండా చూసిన అధికారుల పనితీరు అద్భుతమన్నారు. ఈ సందర్భంగా, వర్షాలకు ఇళ్లు కూలినా లేదా పాక్షికంగా దెబ్బతిన్నా, బాధితులు వెంటనే తమ మండల ఎమ్మార్వో కార్యాలయంలో వివరాలు తెలియజేయాలని స్పీకర్ సూచించారు. ఆ ఇళ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, పశువుల గడ్డి తడిసిపోయి మేతకు ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకునేందుకు, 50% సబ్సిడీపై పశువుల దాణాను, పచ్చి గడ్డిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని ప్రకటించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శారదా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

**: ఎమ్మెల్యే కొణతాల సూచన**



అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 29 ,మేజర్ న్యూస్: శారదా నది వర్షాల కారణంగా పొంగి ప్రవహిస్తుండడంతో అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొడతారా రామకృష్ణ సూచించారు బుధవారం అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర్శెట్టి రామ్కి ఆధ్వర్యంలో జనసైనికులు అనకాపల్లి లో గల విజయరామరాజుపేట, శ్రీరాంనగర్, బర్మా కాలనీ, లెపర్సి కాలనీ మరియు గాంధీనగరం అంజయ్య కాలనీ ప్రాంతంలో శారద నది ఉద్రుక్తతను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు ముందస్తు హెచ్చరికగా స్థానిక అనకాపల్లి తాసిల్దార్ మరియు కూటమి నాయకులు వెళ్లి పునరావసు కేంద్రాల ఏర్పాటు చేశారని వీటికి అక్కడి ప్రజలు రావాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక తాసిల్దార్ శాంతిభూషణ్ గ్రామ సిబ్బందితో జనసైనికులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస్ కేంద్రాలకు రావాలని సూచించారు వైద్య సదుపాయం అవసరమైన వారికి కేంద్రం ద్వారా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో 82 వ వార్డు జనసేన పార్టీ కన్వీనర్ మరియు ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఆళ్ల రామచంద్ర రావు , శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి చైర్మన్ అప్ప కొండ గణేష్ , ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాముమణికంఠ, కసిరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల నీరు తొలగింపు



**మునగపాక, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి గ్రామంలో శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో నాగులపల్లి లో గుండ్రపు కాలవ అధిక వర్షాల కారణంగా కాలువ పొంగి వలన నాగులపల్లి టీచర్స్ కాలనీ వీధులు నీటిలో మునిగాయి.నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు జెసిపి లతో పూడికలు తొలగించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. ఈ యొక్క పూడికలు తొలగింపు కార్యక్రమంలో ఎరిగేషన్ %జీ. జు%. ఆర్డబ్ల్యూస్ . ఏ ఈ మానస. పంచాయతీ కార్యదర్శి కే.టి రమణ, పార్టీ నాయకులు పోలవరశెట్టి నాగు. బిమిశెట్టి వెంకట సత్యనారాయణ. గ్రామ సర్పంచ్ జామి రాజు. ఉప సర్పంచ్ గోసాల గోవింద్. దొడ్డి వీర వెంకటరావు. . కోరుభిల్లి రాము,రాపేటి శ్రీను, పెంటకోట శివ, మల్ల కాళేశ్వరరావు. సన్నెల శ్రీను. దొడ్డి వెంకట అప్పారావు అడపా నరేంద్ర. జువ్వాల హరిప్రసాద్ గోవాడ మురారి తదితరి కూటమి నాయకులు అందరు పాల్గొన్నారు

## వాడపాలెం గ్రామంలో డ్వాక్రా మహిళలకు సముద్రపు నాచు పెంపకంపై శిక్షణా కార్యక్రమం



**అచ్చుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** వాడపాలెం గ్రామంలో డ్వాక్రా మహిళలకు సముద్రపు నాచు పెంపకంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమంఅచ్యుతాపురం మండలం తంతిడి పంచాయతీ పరిధిలోని వాడపాలెం గ్రామంలో, మత్స్యకార డ్వాక్రా మహిళలు మరియు యువతకు సముద్రపు నాచు ( సి వుడ్ ) కల్టివేషన్ యాక్టివిటీపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( ఎస్ ఈ ఆర్ పి ) ఫిషరీస్ విభాగం సమన్వయంతో అమృత యూనివర్సిటీ, కేరళ రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ బ్రహ్మచార్య మోహనకృష్ణ అమృత గారు ఆధ్వర్యంలో నిర్వహించారు.మొత్తం 90 మంది డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చిన ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకార మహిళలకు మెరుగైన జీవనోపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. సముద్రపు నాచు పెంపకం మత్స్య సాగుతో పాటు పర్యావరణ పరిరక్షణకు, ఆహార భద్రతకు, అలాగే ఆర్థిక సాధనానికి మేలు చేస్తుందని నిపుణులు వివరించారు.సముద్రపు నాచులో ప్రోటీన్లు, కేలరీలు, ఫైబర్, కాల్షియం, అయోడిన్ వంటి పోషకాలు అధికంగా ఉండటంతో, ఇవి శాఖాహారం, పచ్చడిలు, పేస్టు, పౌడర్లు, నూడిల్స్ రూపంలో చిన్నపిల్లలు మరియు పెద్దలకు పోషకాహారంగా ఉపయోగపడతాయి.ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ చోడపల్లి దేముడు (మురళి), కూటమి నాయకులు వంకా కృష్ణారావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కే. సత్యనారాయణ, అనురాధ, ఏపిఎంఎస్ శ్రీనివాసరావు, సీసీలు దేముడు పద్మావతి, ఫిషరీస్ శాఖ అధికారి శ్రావణి, మహిళా పోలీస్, వి.ఓ.ఏ లు శ్రీను, లీలా మరియు డ్వాక్రా మహిళలు, యువతులు పాల్గొన్నారు.




## రావుపల్లిలో నీటిముంపులో వున్న పంటలు పరిశీలించిన ఎస్ డి సి

**– సర్పంచ్ బొంతాడ మహేష్ తో కలిసి పరిశీలించిన ఎస్ డిసి ధర్మచంద్రారెడ్డి**

**– పంట నష్టమును వివరించిన సర్పంచ్ మహేష్...**



**గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో దేసూరి గెడ్డ వరద ఉధృతికి నీటి ముంపునకు గురైన వరి పంట పొలాలను బుధవారం కె ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సి ధర్మ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈమేరకు దేసూరి గెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో ఉన్న పంటలను పరిశీలిం చిన అనంతరం అధికారులతో మాట్లాడారు. నీటి ముంపు తగ్గిన అనంతరం పంట నష్టం అంచనా లను తయారుచేసి అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. గత కొన్నేళ్లుగా దేసూరి గెడ్డ వరద ఉధృతికి రైతులు వరి పంట నష్టంకు గురవుతున్నారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రా రెడ్డి దృష్టికి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తీసుకువెళ్లారు. ప్రతి సంవత్సరం వరి ఉభాలు పూర్తిచేసిన అనంతరం ఏమాత్రం వరద ఉధృతి వచ్చిన పంటలు నీటి ముంపునకు గురవుతున్నాయని దీంతో పంట దిగుబడి తగ్గిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని సర్పంచ్ మహేష్ తెలియజేశారు. దేసూరిగెడ్డకు ఇరువైపులా పూడి కలు తొలగించేందుకు సంబంధిత ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు చేపట్టనందువల్ల నీటి ప్రవాహంకు అడ్డంకి ఏర్పడిన కారణంగా దాదాపు రావుపల్లి గ్రామానికి సంబంధించి దాదాపు 200 ఎకరాలు పైబడి వరి పంటలు నీటి ముంపునకు గురవు తున్నాయని తెలియజేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారన్నారు. దేసూరి గెడ్డ అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలని ఈసంద ర్భంగా సర్పంచ్ మహేష్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కోరారు. ఈ పరిశీలనలో మండల తహసిల్దార్ పి బాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, రెవెన్యూ పరిశీలకులు ప్రసాదరావు, మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ, టీడీపీ నాయకులు నగిరెడ్డి సింహా చలంనాయుడు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రాపు శంకర్రావు తదితరులు ఉన్నారు.

## జిల్లాల పునర్విభజనలో పాలకొండకు న్యాయం చేయాలి



**పాలకొండ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** జిల్లాల పునర్విభజన నేపథ్యంలో పాలకొండ పాత రెవెన్యూ డివిజన్ ఒక జిల్లాగా చేయాలని లేదా పాలకొండను శ్రీకాకుళం జిల్లాలో కలపాలని కోరుతూ పాలకొండ జిల్లా సాధన సమితి ప్రతినిధి వర్గం మంత్రి గుమ్మడి సంధ్యారాణి గారిని సాలూరులో క్యాంప్ కార్యాలయంలో కలసి విజ్ఞాపన పత్రం అందించడం జరిగినది. గత ప్రభుత్వం అస్తవ్యస్త జిల్లాలు విభజన సందర్భంగా పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ ను మూడు ముక్కలు చేసిందని దీనిపై 2020 సంవత్సరం నుంచి రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజల సామాజిక బాంధవ్యాలను, భౌగోళిక పరిస్థితులను, పాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాల విభజన చేస్తామని ప్రకటన చేస్తున్న నేపథ్యంలో పాలకొండ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తెలుపుతూ మంత్రి సంధ్యారాణి కి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. విజ్ఞాపన పత్రం ఇచ్చిన వారిలో సాధన సమితి అధ్యక్షుడు కనపాక చౌదరి నాయుడు, అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు, కోశాధికారి సబ్బ నానాజీ, రుంకు రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, విశ్రాంత సైనికు ఉద్యోగాల సంఘం పాలకొండ ఉపాధ్యక్షులు వెన్నపు వెంకటరమణ, నాయకులు నెల్లి సత్యం నాయుడు, యందవ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం



**బలిజిపేట, అక్టోబర్ 29 మేజర్‌న్యూస్:** మండలం వంతరాం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి బుధవారం సాయంత్రం సందర్శించారు. వరద ముంపు ప్రాంతమైన వంతరాం గ్రామస్తులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని అన్నారు. వసతి గృహాన్ని సందర్శించి రెండు రోజులు పాటు కరెంటు లేకపోవడంతో కలెక్టర్ గారికి తెలియచేసారు, వెంటనే స్పందించి అక్కడ ఎలక్ట్రికల్ సిబ్బంది తో మాట్లాడి కరెంటు తెప్పించారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కలెక్టర్ సస్పెండ్ చేసారు. పిల్లల ఆరోగ్యం పట్ల ఆరా తీశారు. హాస్టల్ లో అందుతున్న విద్యా, భోజన వసతి సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. తుఫాన్ లో విధులు నిర్వహించిన ప్రతి అధికారిని కలెక్టర్ అభినందనలు తెలియచేసారు అనంతరం నూకలవాడలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వసతి ఏర్పాట్లపై ఆరా తీశారు. నిర్వాసితులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. నివాసితులకు అన్ని వేళలా అండగా ఉండాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. చికెన్ తో భోజనం పెట్టడంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు బాగా చూసుకొంటున్నారని నివాసితులు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



**మక్కువ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా మక్కువ మండలంలో జరిగిన పంట నష్టాలను సాలూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి కె రామచంద్ర రావు (ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా ) పరిశీలించారు. తుఫాను తుఫాను కారణంగా జరిగిన పంట నష్టాలను పరిశీలించేందుకు మక్కువ మండలంలోని మార్కొండపుట్టి , చెముడు గ్రామాల్లో ఆయన వ్యవసాయ అధికారి చింతల భారతి , మండల అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు తదితర సిబ్బందితో పంట నష్టాలను పరిశీలించారు. ఇందులో భాగంగా పలు పంట పొలాలను పరిశీలించారు . చెముడు గ్రామానికి చెందిన కరణం తిరుపతి రావు అనే రైతుకు సంబంధించి సుమారు 78 సెంట్లు వరి పంట నేలకొరిగినట్టు గుర్తించారు.

## మొంథా తుఫాన్ రైతులకు తీవ్రనష్టానికి గురిచేసింది



**పాలకొండ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా పాలకొండలో చేతికి అందాల్సిన పంట కళ్ళముందే నీట మునగడంతో రైతులు లబోదిబొమంటున్నారు. పాలకొండ మండల కేంద్రంలో దాదాపు 150 ఎకరాల వారిపంట నీటమునిగింది. తెల్లవారి తమ పొలాలకు వెళ్లిన రైతులకు నీటమునిగిన పంట దర్శనమివ్వడంతో కన్నీరుమున్నీరు అవుతున్నారు. అప్పు చేసి వరిపంట వేశారని ధాన్యం చేతికి అందే సమయానికి మొంతా తుఫాన్ తన పంటను నీటముంచిందని రైతు కన్నీటి పర్యంతం అయ్యారు. ధాన్యం పూర్తిగా తడిచి మొలకలు వచ్చేసిందని ఇప్పుడు ఈ ధాన్యం ఎందుకు పనికిరాదని విలపిస్తున్న రైతును ఓదార్చడం ఎవరితరం కాలేదు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోకపోతే చేసిన అప్పులు తీర్చలేక మేము ఇబ్బందులపాలు అవుతామని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నష్టపోయిన పంటను రైతులతో కలిసి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పరిశీలించారు. తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని అధికారులు సమీక్ష జరిపి గ్రౌండ్ లెవెల్ లో పంటనష్టం అంచనా వేసి రైతులకు ఆదుకోవాలని అన్నారు గుమ్మడి గోవిందరావు సుంకరి ధర్మ దుప్పాడ సూర్యనారాయణ సుంకర చిన్నోడు ముల్లు శంకర్రావు తదితర రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు



**పాలకొండ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా నాశనమైన పంట పొలాలను తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి ఎంపీడీవో విజయ రంగారావు తదితరులు బుధవారం పరిశీలించారు గోపాలపురం అన్నవరం పంపటపల్లి తదితర ప్రాంతాలను సందర్శించి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు రైతులెవరు ఆందోళన చేయవలసిన అవసరం లేదని నష్టాన్ని అంచనా వేయిస్తామన్నారు వీరితోపాటు గోపాలపురం సర్పంచ్ జగదీష్, విఆర్ఓ బంకి రాజా తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్**

**– ముందస్తు చర్యగా పలువురు గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలింపు**

**– అప్రమత్తంగా వైద్య సిబ్బంది...డాక్టర్ తిరుమలప్రసాద్**



**గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయ డం జరిగిందని మండల కేంద్రం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు. ఈమేరకు స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మాట్లాడారు. తీవ్ర తుఫాన్ నేపథ్యం లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. గర్భిణీ స్త్రీలు డెలివరీ తేదీకి వారం రోజులు మాత్రమే సమయం ఉన్న మహిళలను గుర్తించడం జరి గిందన్నారు. గుర్తించిన వారిని పార్వ తిపురం మన్యం జిల్లా ఏరియా ఆసు పత్రికి తరలించామని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను నేపథ్యంలో గ్రామ సచివా లయ పరిధిలోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు, అత్య వసర పరిస్థితులలో ఎదుర్కోవలసిన విధులకు సంబంధించి తెలియజేయ డం జరిగిందని డాక్టర్ తిరుమల ప్రసాద్ వెల్లడించారు. అదే విధంగా ప్రస్తుతం తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు మంచినీరు కలుషిత మైందని ఈమేరకు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. రక్షిత మంచినీటి పథకాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధిగా ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

## అన్నదాతల ఆశలు ఆవిరి..వరిపంట దిగుబడి ప్రశ్నార్ధకమే



**గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ఈఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి అన్న దాతల ఆశలు ఆవిరి అయ్యాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి పంట దిగుబడి ప్రశ్నార్ధకమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లోని వరి పంట నేలమట్టమయింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాను కర్షకులకు కష్టాన్ని నష్టాన్ని మిగిల్చి వెళ్ళింది. వర్షాలతో పాటు గాలులు వేయడంతో పలు గ్రామాల్లోని వరి పంటలు నేలమట్టం కాగా మరికొన్ని గ్రామాల్లో కోసిన వరి పంట నీటి ముంపులో ఉంది. పంట దశకు వచ్చిన వరి పంట నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికిరాకుండా పోతుందని ఆయా గ్రామాలకు చెందిన అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రావుపల్లి గ్రామంలో దేసూరి గెడ్డ వరద ఉధృతికి దాదాపు రెండు వందల ఎకరాల మేర వరి పంట నీటి ముంపునకు గురైందని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) తెలిపారు. ప్రస్తుతం పంట దశలో ఉన్న వరి పంట నీటి ముంపు లో ఉండడంతో ఎందుకు పనికి రాకుండా పోతుందని రైతులు పేర్కొంటున్నారు.

# వసతి గృహంకు గర్భిణీ స్త్రీల తరలింపు

**అరకులోయ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో గర్భిణీ స్త్రీలను అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డిఐఒ)డాక్టర్ చట్టు.కమలకుమారి అరకులోయ గిరి గ్రామాల గర్భిణీ స్త్రీల వసతి గృహంకు బుధవారం తరలించారు. మొంథా తుఫాను దృష్ట్యా గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని భావించిన అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి గర్భిణీ స్త్రీలను వసతి గృహంకు చేర్చారు. తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గర్భిణీలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గర్భిణీ స్త్రీలను వసతిగృహం కు తరలించి జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. గర్భంలో ఉన్న బిడ్డ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీలు సురక్షిత ప్రాంతాల్లో ఉంటూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తుఫాను పరిస్థితిపై ఊహాగానాలు లేదా పుకార్లను నమ్మవద్దని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని, వసతి గృహంకే పరిమితం కావాలని గర్భిణీ స్త్రీలను డిఐఒ డాక్టర్ చట్టు.కమల కుమారి కోరారు.అరకులోయ డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో డి ఐ ఓ విస్తృతంగా పర్యటించి గర్భిణీ స్త్రీల ఆరోగ్య



స్థితిగతులపై ఆరా తీసిన అనంతరం గిరి గ్రామాల గర్భిణీ స్త్రీల వసతి గృహంకు తరలించే ఏర్పాటు చేశారు.అనంతరం అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ చట్టు.కమల కుమారి స్థానిక గిరి గ్రామాల గర్భిణీ స్త్రీల వసతి గృహాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సూపర్వైజర్ (పిహెచ్ఎన్)శరభ.జానకమ్మ, ఏఎన్ఎంలు,ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

# తిమ్మరాజుపేటలో కుళ్ళి కాలువ గట్టు ప్రమాదంలో

**– వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సిపిఎం డిమాండ్**



**అచ్యుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట పంచాయతీ పరిధిలోని కొండకర్ల అవనించి-హరిపాలెం మార్గంలో శారదా నదికి వెళ్ళే కుళ్ళి కాలువ గట్టు ప్రమాద స్థితిలో ఉంది. ముంథే తుఫాన్ ప్రభావంతో వరద నీరు ఉధృతంగా రావడంతో, అచ్చి నాయుడు చేలు దగ్గర కాలువ గట్టు బీటలు పడడం స్థానికులను కలవరపెడుతోంది.కాలువ గట్టు పూర్తిగా దెబ్బతింటే పశువుల పాకలు మునిగిపోవడం, పశువులకు తీవ్రమైన నష్టం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ పరిస్థితిని అధికారులు తక్షణమే గుర్తించి, గట్టు బలపరిచే పనులు చేపట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తిమ్మరాజుపేట-అచ్యుతాపురం శాఖల కార్యదర్శులు శరగడం రాము నాయుడు, కె. సోమునాయుడు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

# కరెంటు తీగలపై వేలాడుతున్న పబ్లిక్ సిటీ బోర్డులు



**అచ్యుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో జంగులూరు జంక్షన్ లో కరెంట్ తీగలపై వేలాడుతున్న ఫ్లెక్సీ దీంతో బుధవారం కొంతసేపు విద్యుత్తుకు అంతరాయం కలిగింది ముందా తుఫాన్ కారణంగా ఎదురుగాలులు అకాల వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రచారానికి ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ప్రమాదకరంగా మారుతున్నాయి ఖచ్చితమైన నిబంధన పాటించాల్సి ఉండగా గాలిలోనే కలిసిపోతున్నాయి మండల ప్రధాన జంక్షన్ లో ఎక్కువ సంఖ్యలో వ్యాపార వాణిజ్య సంస్థలో ప్రచార బోర్డులు రాజకీయ నాయకుల బోర్డులు ఉన్నాయి విద్యుత్ తీగల ఉండటం తీవ్రంగా గాలివీచిన సమయంలో ఫ్లెక్సీలు తిరిగి తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది వీటిపై సంబంధించిన అధికారులు దృష్టి సాధించి ఇకపై ఇటువంటి సమస్యలు ముందస్తు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు

# వరద ముంపు ప్రాంతాలను పర్యటించిన

**: రాష్ట్ర రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలంలో దిమిలి, మురకాడ, మర్రిపాలెం, రజాల గ్రామాలలో ముంపు పరివాహక ప్రాంతాలను , పునరావాస శిబిరాలను రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు పరిశీలించి అధికారులకు, ప్రజలకు ,రైతులకు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం తుఫాన్ బాధితులను ఆదుకోవడం కోసం ముందుందని, నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు లాలం శ్రీ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ సేనాపతి నాగేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పపట్ల మల్లప్ప దొర, మంచాల అచ్చిబాబు, బద్ది సత్యారావు, తోట మోహన్ రావు, దిమిలి పిఎసిఎస్ డైరెక్టర్ చొప్పపట్ల కొండబాబు, ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన

**: ఎమ్మెల్యే విజయ్ కుమార్**



**మునగపాక, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ మరియు గణపర్తి గ్రామాలలో శారద నది పరివాహక ప్రాంతాలు, మైనర్ శారద ప్రాంతాన్ని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను, పశువులను ఎత్తయిన ప్రదేశాలకు తరలించాలని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పని లేకుండా దూర ప్రయాణాలు చేయరాదని, కూటమి ప్రభుత్వం విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి , ఎన్ డి ఎఫ్, రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ అధికారులను అప్రమత్తం చేశారని అన్నారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలు మరియు రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశు రాం, మాజీ సర్పంచ్ కర్రి రామనాగేశ్వరరావు, రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ తర్వాత పశువుల రక్షణ పై అవగాహన



**రావికమతం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాన్ తర్వాత పశువుల రక్షణ పై పశుసంవర్ధక శాఖ ఏ డి పుష్ప బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. తన కార్యాలయంలో రైతులతో ఆమె మాట్లాడుతూ చల్లని గాలుల నుంచి రక్షణకు పశువులకు బెల్లం జావా తాగించాలని సూచించారు. పశువుల పాకలో వర్షపు నీరు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు., పోదుము వాపు వ్యాధి సోకకుండా పశువుల పాక చుట్టూ బ్లీచింగ్ జల్లాలని తెలిపారు. తడిచిన ఎండు గడ్డి, పచ్చగడ్డి పశు వులకు మేతగా ఇవ్వద్దని చెప్పారు. 50శాతం పశుగ్రాస విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పశువులకు ఎటువంటి రోగాలకు గురైన కాల్ సెంటర్ కు, సమీప పశువు వైద్య కేంద్రానికి తెలియజేయాలని కోరారు.

# అభివద్ధి పనులు పక్కగా అమలయ్యేలా ప్లాన్ చేయిండి

**– శిధిల వ్యవస్థ పాఠశాలలను నెల రోజుల్లో కూల్చేయండి**

**: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

డుంబ్రిగుడ, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: మండల కేంద్రం డుంబ్రిగుడలో అభివృద్ధి పనులు పక్కగా అమలయ్యేలా నివేదికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. డుంబ్రిగుడలో పర్యటించిన ఆయన తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నివాస గృహాలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణాల్లో గృహ లబ్దిదారులతో మాట్లాడి ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి చెందిన చాపరాయి జలవిహారికి ఆదాయంలో పంచాయతీ 20 శాతం కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీటీసీ సభ్యురాలు గీత, సర్పంచి వెంకటరావు విన్నవించారు. చాపరాయిలో పార్కింగ్ అభివృద్ధికి ఐటీడీఏ యంత్రాంగం చూసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తహసీల్దార్ త్రివేణికి ఆదేశించారు. మార్గ మధ్యలోని లివిటిపుట్టులో ఆ గ్రామస్తులు చేరుకుని పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తుపాను ప్రభావంతో వంతార్లలో నేలమట్టమయిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలతోపాటు, అంగన్వాడీ కేంద్రాల భవనాల తొలగింపుకు నెల రోజుల్లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తుపాను నష్ట నివేదికను త్వరతిగతిన అందజేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్టీయూ ప్రధాన కార్యదర్శి స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శారదా ఉగ్రరూపం

- ఉధృతంగా ప్రవహిస్తున్న శారదా నది
- పరివాహక ప్రాంతాలను పరిశీలించిన అనకాపల్లి డిఎస్పి శ్రావణి
- మరో రెండు రోజులు తస్మాత్ జాగ్రత్త





అనకాపల్లి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ దాటికి అధిక నీటి ప్రవాహంతో వెదుళ్ల గడ్డ రోడ్డు పై నుండి ప్రవహిస్తున్నందు వలన వెంకుపాలెం, కుంచంగి గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తునందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీటి ప్రవాహానికి రెండు వైపుల పోలీస్ సిబ్బందిని పెట్టి వాహనాలు, ప్రజలు ఆ మార్గం ద్వారా వెల్లంకుండా అనకాపల్లి రూరల్ పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ బృందాలను తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. ప్రస్తుత శారదా నది వరద పరిస్థితిని పరిశీలించి, రైవాడ, పెద్దేరు జలాశయాలలో అధిక మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నందున శారదా నది ప్రవాహ పరిస్థితి ఇంకా ఎక్కువగా ఉంటుందని, తగరంపూడి, సీతానగరం, వెంకిపాలెం గ్రామాల్లో గ్రామస్తులతో మీటింగ్ పెట్టి నదీ ప్రవాహ పరిస్థితిని వారికి వివరించి, గ్రామస్తులు ఎవరు నది పరివాహ ప్రాంతాలకు వెళ్ళొద్దని, నదులు పక్కన ఉన్న పంట పొలాలకు, పశువుల పాకల వద్దకు వెళ్లవద్దని, వరద ప్రవాహం మరో రెండు రోజులపాటు ఉంటుంది కావున జాగ్రత్తగా ఉండమని తెలియజేశారు. అదేవిధంగా అనకాపల్లి రూరల్ పోలీసు వారికి వెదుర్లగెడ్డ వల్ల రోడ్డు మీద ప్రవహిస్తున్న ప్రవాహాల వైపు ఎవరు వెళ్లకుండా పోలీస్ సిబ్బందిని పెట్టి ఆపాలని సూచించారు. శారదా నది వరద ఉధృతి సమాచారాన్ని గ్రామస్తులకు దండోరా, మైకుల ద్వారా తెలియపరచడం జరిగింది. అత్యవసర సమయంలో అనారోగ్య బారిన పడిన వారిని ముందుగానే హాస్పిటల్ వద్దకు కానీ, దగ్గర్లో ఉన్న పునరావాస కేంద్రానికి గాని తరలించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. సమీప గ్రామాల్లో యువకులు వాలంటీర్లుగా ఏర్పడి పోలీసుల సహాయక చర్యల లో సహకరించాలని పిలుపునిచ్చారు. తుఫాను కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కాని, కంట్రోల్ రూమ్ గాని తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సీఐ జి అశోక్ కుమార్, ఎస్సై రవికుమార్, సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లోకి చెరుకున్న వర్షపు నీరు విధులకు ఆటంకం

**రావికమతం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం విద్యుత్ సబ్ స్టేషన్ లోకి బుధవారం వర్షపు నీరు చేరుకుంది. దీంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదం అని తెలిసినప్పుడు కూడా విధులు తప్పలేదు. నీటి నీ తోడే డీజిల్ ఇంజన్ తీసుకొచ్చి సబ్ స్టేషన్ లో నిలిచిపోయిన వర్షపు నీటిని బయటకు పంపారు. ఏమాత్రం వర్షం కురిసిన. మండల కేంద్రంలో లోతట్టు ప్రాంతంలో నిర్మించిన సబ్ స్టేషన్ లోకి నీరు చేయడం ఆనవాయితీగా మారింది. విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు వర్షపునీరు చేరాకుండా తగిన చర్యలను తీసుకోవాలని సిబ్బంది కోరారు.



## పూడిమడక మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

: సిపిఎం



**అచ్చుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గ్రామంలో రేకు ,పూరి గుడిసెలు తీవ్రంగా నష్టపోయాయి వీరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఈరోజు పూడిమడక గ్రామంలో పర్యటించడం జరిగింది. పూడి మడక తుఫాను భవనంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో తుఫాను వల్ల ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం అంద చేస్తామని ప్రకటించింది ఒక్క బియ్యంతో కాకుండా మత్స్యకారులకు నిత్యవసర వస్తువులు బియ్యంతో పాటు పప్పులు నూనెలు వంటి నిత్యవసరస్తులు సరఫరా చేసి ఆదుకోవాలి తుఫాను కారణంగా తుఫానుకు ముందు మూడు రోజులు తుఫాన్ తర్వాత మూడు రోజులు వారం రోజులు పాటు వేట సాగక అర్థాకలితో బ్రతుకుతున్నారు వీరికి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము పూడిమడక శాఖ కార్యదర్శి చాపల తాతయ్య, మైలపల్లి నూకరాజు, తెడ్డుకాసులు ,మైలపల్లి నాయుడు మత్స్యకారులు పాల్గొన్నారు.

## నాలుగు పంచాయతీల్లో జనరేటర్ ద్వారా త్రాగునీరు సరఫరా

: ఎండిఓ మహేష్

**రావికమతం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో నాలుగు పంచాయతీలో బుధవారం జనరేటర్ ద్వారా త్రాగినీటి సరఫరా చేశామని ఎండిఓ మహేష్ తెలిపారు. తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వివిధ కారణాలవలన గుడ్డిప, దొండపూడి కన్నంపేట, జెడ్. బె న్నవరం పంచాయతీలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. దీంతో ఈ గ్రామాల్లో రక్షిత మధ్య నీటి పథకాలు పనిచేయక త్రాగినీటి సరఫరా నిలిచిపోయిందని సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు హుటా హుటిన ఈ గ్రామాలకు జనరేటర్లు సమకూర్చి రక్షిత మంచి పథకం ద్వారా త్రాగినీటి సరఫరా ఇచ్చామని తెలిపారు.




## తుఫాను తీవ్రతకు పొంగిన వాగులు

- సహాయక చర్యలు ప్రారంభించిన కొయ్యూరు సీఐ శ్రీనివాసరావుఎస్సై శంకర్ రావు, కిషోర్ వర్మలు

**కొయ్యూరు, అక్టోబర్ 29, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ తీవ్రతకు చింతాలమ్మ ఘాట్, తురబాల గడ్డ, చింతువాణిపాలెం, రేవడ వీధి వంటి గ్రామాల్లో ఇప్పటికే కొయ్యురు పోలీస్ శాఖ పలు రక్షణ చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉండడంతో స్థానిక పంచాయతీలు, రెవెన్యూ, పోలీసులు సమన్వయంగా పనిచేస్తున్నారు.తుఫాన్ ప్రభావం రాత్రివేళలలో ఎక్కువగా ఉండవచ్చని వాతావరణ శాఖ సూచించింది. ప్రజలు ఇంటి బయటకు వెళ్లకుండా, చెట్లు లేదా విద్యుత్ తీగల కింద నిలబడకూడదని పోలీస్ శాఖ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, పోలీసు శాఖ, విద్యుత్ డిపార్ట్‌మెంట్ ముందస్తు నష్ట నివారణ చర్యలు ప్రారంభించాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.



## పూరిల్లు గోడ కోలడంతో వృద్ధురాలుకు ఇబ్బందులు

- వెంటనే స్పందించిన రాష్ట్ర రోడ్లో డెవలప్మెంట్ డైరెక్టర్ బొందల శ్యాము



**అచ్చుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** బుధవారం అచ్యుతాపురం గ్రామంలో స్టేజి దిమ్మ పక్కన ఉన్నటువంటి సారి పిల్లి పైడమ్మ అనే ఒక వృద్ధురాలు ఒక పూరిగుడిసెలో నివసిస్తుంది వరద కారణంగా ఆ గుడిసె లో మట్టి గోడలు పడిపోవడం జరిగింది వెంటనే స్థానిక జనసేన నేత రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ బొందల శ్యామ్ను కలవడం జరిగింది ఆయన వెంటనే అధికారులు పిలిపించి పరిశీలించి ఆవిడ ఉండడానికి గ్రామంలో గల స్టేజి దిమ్మ లో బస ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భీంపోల్ పాం□లలో ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన ఆర్టీసీ రీజనల్ చైర్మ□ దొన్నుదొం□

**అనంతగిరి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** వారం రోజుల క్రితం 5వ తరగతి చదువుతున్నా బాలిక మృతిచెందిన విషయాని తెలుసుకొని నేడు బీంపోల్ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పర్యటించి ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దోన్నుదొర, సర్పంచ్ విమల,ఈశ్వరరావు . ప్రధాన ఉపాధ్యాయరాలు, వార్డెన్, ఉపాధ్యాయలను కలసి బాలిక మృతి కొరకు కారణాలను ఆరా తీశారు. అనంతరం కుటుంబ సభ్యులు హాస్టల్ లో సరిగా చూసుకోపోవడం వలన అనారోగ్యము తో మంరణించిందనీ ఆరోపిస్తున్నారు. సంరక్షణ, ఆరోగ్యం, భోజనం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇటువంటి సంఘటనలు మరోసారి జరిగితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ చర్యలు తప్పవని హెచ్చరించిన ఆర్టీసి విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర. ఈ జరిగిన సంఘటనపై హెచ్ఎంపై గాని వార్డెన్ పై న్యాయ విచారణ చేయాలని ఆదేశించకపోవడం దురదృష్టకరం. గిరిజన ప్రాంతాల్లో హాస్టల్స్ లలో మరణాలు జరుగుతున్నప్పటికీ ఎవరిపై చర్య ఉండకపోవడం పరిపాటిగా మారింది.

## రైతులకు సబ్సిడీ పై పశుగ్రాసం పంపిణీ

- టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు



**పాయకరావుపేట, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాను నేపథ్యంలో రైతులు పశుగ్రాసం కోసం ఇబ్బంది పడకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై పశుగ్రాసాన్ని పంపిణీ చేశారు. పెద రామభద్రపురం రైతు సేవా కేంద్రంలో తీర ప్రాంత గ్రామాలు పెంటకోట,పాల్మాన్ పేట, వెంకటనగరం,రాజవరం,పెద్దూరు రైతులకు ఈ పశుగ్రాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు,రైతులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం ప్రతిభ పాట పోటీలు బ్రోచర్ విడుదల చేసిన విజయ్ భాస్కర్



**నర్సీపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న బాలల ప్రతిభ పాటవ పోటీలకు సంబంధించిన బ్రోచరను విశాఖ పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం గత 20 సంవత్సరాల నుండి బాలలను ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడ%శీ% అభినందనీయం అన్నారు . పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి గోపీనాథ్ మాట్లాడుతూ జిల్లాస్థాయి బాలల ప్రతిభ పాటవా పోటీలు ఈనెల 31వ తేదీన నర్సీపట్నం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన పోటీలతో ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు నవంబర్ఒకటవ తేదీన దేశభక్తి గీతాలు నవంబర్ మూడో తేదీన పద్య పఠన పోటీలు నాలుగో తేదీన డిబేట్ 5వ తేదీన ఏడో తేదీన క్లే తో కళాకృతులు పోటీలు ఎనిమిదో తేదీన కాగితంతో కళాకృతులు పోటీలు తొమ్మిదో తేదీన హిందీలో హిందీ భాష ప్రాముఖ్యత డిబేట్ పోటీలు నవంబర్ 13 నా విచిత్ర వేషధారణ, జానపద నృత్యాల స్క్రూట్ ని నవంబర్ 14 సిటీ క్లబ్ భ లో జరిగే ఫైనల్ పోటీలు జరుగుతాయని పోటీలో గెలుపొందిన వారికి నవంబర్ 14 తేదీన జరిగే బాలల దినోత్సవం వేడుకలలో బహుమతి ప్రధానం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు డి జీ నాథ్ తెలిపారు.

## ఆర్డీవో వివి రమణ తక్షణ చర్యలతో రిజర్వాయర్ కు తప్పిన ప్రమాదం

**నర్సీపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** రావణా పల్లి రిజర్వాయర్ ఆనకట్టు కొమిరి గ్రామం వైపు కుంగిపోవడంతో విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ తక్షణమే స్పందించి రిజర్వాయర్ ను సందర్శించి ప్రమాదం జరగకుండా కృంగిన రిజర్వాయర్ గట్టును వెంటనే సరి చేయించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడ ప్రజలు అన్నారు. ఆర్డీవో తీసుకున్న చర్యలతో ప్రజలు ఆర్డీవోను అభినందించారు.



## పునరావాస కేంద్రంలో నివాసముంటున్న కుటుంబం కి నగదుఆహారం అందజేత



**సంతబొమ్మాళి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మెంథా తుఫాను కారణంగా మరువాడ పంచాయతీలో డి. మరువాడ గ్రామ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రంలో గత మూడు రోజులుగా నివాసముంటున్న తై వెంకటేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వము తరపున 3000 రూపాయలు ఆర్థిక సహాయం అలాగే ఆహార పొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, ఎమ్మార్వో హేమ సుందర్, డి.టి హరి బాబు, వీఆర్వో సాయికుమార్, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట.లోకేశ్వరరావు, కోటబొమ్మాలి ఏఎంసి డైరెక్టర్ ధనరాజు, వంశధార నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మెరుగు నూకయ్య పాల్గొన్నారు.

## నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామంలో పర్యటించిన

**: మాజీ ఎమ్మెల్యే గణేష్**

**– నాయకులు కార్యకర్తలతో కలిసి కోటి సంతకాలు సేకరణ**



**నర్సీపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మెడికల్ కాలేజ్ ను కూటమి ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేటీకరణ చేసి మన ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గణేష్ అన్నారు ప్రైవేటీకరణ చేయుడం వల్ల ఈ ప్రాంతంలో వున్న పెద ప్రజలకు ఉచిత వైద్యం పూర్తిగా అందుకుండా చేయుడం జరుగుతుంది అని పేద విద్యార్థులకు ఉచిత విద్య కూడా దూరం చేయుడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్యే గణేష్ అన్నారు కోటి సంతకాలు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అమలాపురం గ్రామ ప్రజలు తో సంతకాలు తీసుకోవడం జరిగింది. గవర్నర్ గారికి పంపించే లేఖ పై తీసుకున్న సంతకాలు మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ గవర్నర్ గారికి పంపించడం జరిగుతుంది అని గణేష్అ న్నారు.

## పారిశుధ్యం వదిలేసిన పంచాయితీ..!

**– గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రం**
**– రోడ్డుపై నిలిచిన మురుగునీరు**
**– విచ్చలవిడి పందుల సంచారం**
**– జ్వరాలు బారిన పడుతున్న ప్రజలు**

**నరసన్నపేట, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీలో గాంధీనగర్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతకు కేరాఫ్ గా మారాయి. గాంధీనగర్ నాలుగు వీధులలో గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అపరిశుభ్రత తాండవిస్తుంది. వీధిలో ఇంటింటి చెత్త సేకరణ వారంలో రెండు/ మూడు రోజులు మాత్రమే నిర్వహిస్తారు. కనీసం ఒక్క రోజైనా వీధి తుడిచిన పాపాన పోలేదు. ఇంటింట చెత్త సేకరణలో కూడా నిర్లక్ష్యం తాండవిస్తుంది. ఎప్పుడొస్తారో ఎప్పుడు రారో వారికే తెలియదు. ఇంకొక వైపు పట్టణంలోని పందులన్నీ గాంధీనగర్ నాలుగువీధిలలోనే సంచరిస్తున్నాయి. పందుల పెంపకం దారులు పందులన్నీ గాంధీనగర్ వీధుల్లోనే పెంచుతూ మరింత అపరిశుభ్రాన్ని పెంచి పోషిస్తున్నారు. దీనివల్ల వీధుల్లో దోమల వ్యాప్తి దుర్గంధ వ్యాప్తి అధికమైంది. ఇంటింటా జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ లోపమే దీనికి ప్రధాన కారణమని స్థానికులు తెలియజేస్తున్నారు. వీధుల్లో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాంధీనగర్ నాలుగో వీధి రోడ్డుపై గత నాలుగు రోజులుగా వర్షపు నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక జిసి హెూమ్ లో నుండి గెడ్డనీరు గాంధీనగర్ నాలుగో వీధిలో ఒక చేరుతుంది. దానివల్ల వర్షం కురిసిన ప్రతిసారి కనీసం వారం పది రోజులు రోడ్డుపై నీరు నిలిచిపోతుంది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నా నీటిని తొలగించే ఏర్పాటు పంచాయితీ నిర్వహించకపోవడం శోచనీయం. నీరు నిలిచిన ప్రాంతంలో ఉన్న మ్యాన్ హెూల్ ఓపెన్ చేస్తే నీరు దిగు ప్రాంతానికి వెళ్లిపోయేది. కనీసం ఆ పని చేయడానికి అయినా గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది సిద్ధంగా లేకపోవడం గ్రామపంచాయతీ పారిశుద్ధ్యనికి ఎంత ప్రాధాన్యతమిస్తుందో అర్థమవుతుంది. తమ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## పొంగి పొర్లుతున్న వాగు చర్యలు తీసుకున్న పోలీసులు

**: సి. ఐ సి హెచ్ నరసింగరావు**

**అచ్యుతాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాన్ కు వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. బుధవారం రాంబిల్లి మండలం, మామిడివాడ పంచాయతీ, నారాయణపురంలో శారదా నది నుండి వచ్చిన పాయ వాగు రహదారి పై నుండి పొంగి పొర్లుతుంది. అటువైపుగా వెళ్లే వాహనాలు అన్నీ నిలిచిపోయాయి. యలమంచిలి నుండి అచ్యుతాపురం మీదుగా విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు వెనుతిరిగాయి. దీనితో ప్రయాణికులు, వాహన చోదకులు రాకపోకల్లో అంతరాయం ఎదురుకున్నారు. పోలీసులు గస్తీ నిర్వహించి ప్రయాణికులకు, ప్రజలకు ఎటువంటి ఆపద కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఇబ్బంది ఎదురుకుంటున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలు రాకపోకలు చేయడంలో అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## మొంథా తుఫానుతో విద్యుత్ వ్యవస్థకు నష్టం..

**– జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ**

**– దాదాపు వెయ్యి మంది సిబ్బందితో 24 గంటలు శ్రమించిన ఏపీఈడీసీఎల్**



**శ్రీకాకుళం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో 'మొంథా' తుఫాను ప్రభావం కారణంగా కురిసిన భారీ వర్షాలతో విద్యుత్ పంపిణీ వ్యవస్థకు స్వల్ప నష్టం వాటిల్లినప్పటికీ, ఏపీఈడీసీఎల్ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి, కేవలం గంటల వ్యవధిలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించగలిగింది. దాదాపు వెయ్యి మంది రెగ్యులర్, తాత్కాలిక సిబ్బంది సహకారంతో విద్యుత్ శాఖ అధికారులు 24 గంటలు నిరంతరం శ్రమించి, తుఫాను వల్ల దెబ్బతిన్న విద్యుత్ వసతులను అత్యవసరంగా మరమ్మత్తు చేశారు. ఏపీఈడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి బుధవారం సాయంత్రం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. తాజా ప్రాథమిక అంచనా ప్రకారం, తుఫాను కారణంగా సుమారు రూ. 11,93,935 (11.93 లక్షల రూపాయలు) మేర నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు. ఈ విపత్తులో 61 తక్కువ వోల్టేజి (ఎల్ టి) స్తంభాలు, 11 కేవీ స్తంభాలు36 నేలకూలాయని, 27 విద్యుత్తు మారురూపకాలు (డి టి ఆర్ లు), 33 కేవీ ఫీడర్స్ 3 , 11కెవి ఫీడర్స్ 12 , దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. నష్టం తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, పునరుద్ధరణ పనులు అత్యంత వేగంగా జరిగాయన్నారు. రూ. 11.93 లక్షల వ్యయంతో అత్యవసర మరమ్మత్తులు పూర్తి ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని లక్ష్యంతో నష్టం అంచనా పూర్తయిన వెంటనే ఏపీఈడీసీఎల్ సిబ్బంది రంగంలోకి దిగారు. దెబ్బతిన్న 3 33 కేవీ ఫీడర్లకు రూ. 21,000 వ్యయంతో, 11 కేవీ 12 ఫీడర్లకు రూ. 66,000 వ్యయంతో మరమ్మత్తులు చేసి పూర్తి చేశారు. నేలకూలిన మొత్తం 61 తక్కువ వోల్టేజి స్తంభాలను (రూ. 1,57,091 వ్యయంతో), 11 కేవీ 36 స్తంభాలను (రూ. 1,39,844 వ్యయంతో) తక్షణమే కొత్తవాటితో భర్తీ చేశారు. అత్యధికంగా నష్టం కలిగించిన 27 విద్యుత్తు డి టి ఆర్ ల స్థానే కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి రూ. 8,10,000 ఖర్చు చేసినట్లు, ఈ వస్తువుల వారీగా మొత్తం పునరుద్ధరణ వ్యయం రూ. 11,93,935గా నిర్ధారించినట్లు ఎస్ఈ కృష్ణమూర్తి వెల్లడించారు. కష్టకాలంలో నిబద్ధతతో శ్రమించి, ఈ అత్యవసర మరమ్మత్తులను వేగంగా పూర్తి చేయడం ద్వారా విద్యుత్ విభాగం సిబ్బంది తమ కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారని ఆయన ప్రశంసించారు.

# పునరావాసం కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మామిడి

**- భాదితులకు పరిహారం అందజేత**



కొత్తూరు అక్టోబర్ 29(మేజర్ న్యూస్) మొంథా తుపాన్ సందర్భంగా కొత్తూరు మండలం ఆర్ కె పురం లో ఏర్పాటు చేసిన తుపాన్ పునరావాస కేంద్రాన్ని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం సందర్శించారు ఆయన తో సహా టెక్కలి ఆర్డీఓ యం కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారి అన్నదొర పాల్గొన్నారు. ఆర్ కె పురం పునరావాసం కేంద్రానికి 105 మందికి తరలించిన్నట్లు ఆర్డీఓ వెల్లడించారు. 45 కుటుంబాల వారికి కుటుంబంలో ఒకరు, ఇద్దరు ఉంటే వెయ్యి రూపాయలు, ముగ్గురు సభ్యులు ఉంటే మూడు వేలు నగదు తో పాటు 25 కిలోల బియ్యం, కిలో పంచదార,కందిపప్పు కేజీ, ఆయిల్ కిలో , ఉల్లి, బంగాళ దుంపలు కిలో వంతున ఎమ్మెల్యే గోవిందరావు చేతులు మీదుగా తుపాన్ బాదితులకు అందజేశారు. పునరావాస కేంద్రంలో ఉంటున్న తుపాన్ బాధితులకు సకాలంలో భోజనం, మందులు నిత్యావసర వస్తువులు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ యం కృష్ణమూర్తి, ప్రత్యేక అధికారి అన్నదొర, యంపిడిఓ బి వి యస్ ప్రసాదరావు దేశం నేతలు ఆగతముడి మాధవరావు, మాతల గాంధీ, ఆగతముడి అరుణ్ కుమార్, కుంచాల నూకరాజు, తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు, తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన



**అరకులోయ, అక్టోబర్ 29, మేజర్ న్యూస్:** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ బుధవారం పర్యటించారు.అరకులోయ, అనంతగిరి మండలాల్లోని సుంకరమెట్ట,బీసుపురం, గాలికొండ తదితర ప్రాంతాలను సందర్శించి ఆయన స్వయంగా పరిస్థితిని సమీక్షించారు.తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైన ఘాట్ రోడ్డును ఆయన స్వయంగా పరిశీలించారు.ఘాట్ రోడ్డుపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్వయంగా కలగజేసుకుని వరద నీటిని మళ్లించే ఏర్పాటు చేశారు. అదే విధంగా ఘాట్ రోడ్డుపై పేరుకు పోయిన చెత్తచెదారాలను సైతం ఇతరుల సహాయంతో తొలగింపచేశారు.తుఫాను తీరం దాటినప్పటికీ వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఎస్పి అమిత్ బర్దర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డి.ఎస్.పి. షేక్ షెహ బాజ్ అహ్మద్,అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తుపాను ప్రభావం..

**- ఉద్యాన రైతులకు స్వల్ప నష్టం**

**శ్రీకాకుళం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇటీవల సంభవించిన తుపాను, ఈదురు గాలుల కారణంగా ఉద్యాన పంటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. జిల్లా ఉద్యానవన శాఖాధికారి రత్నాల వి. వరప్రసాద్ అందించిన నివేదిక ప్రకారం, ప్రధానంగా వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం 11.39 హెక్టార్లలోని జీడి మామిడి పంట, 0.40 హెక్టార్లలోని బొప్పాయి, 0.45 హెక్టార్లలోని అరటి తోటలు, 2 హెక్టార్లలోని కూరగాయల సాగుకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో జీడి మామిడి, పలాసలో కూరగాయల సాగు తీవ్రంగా ప్రభావితమైంది. కవిటి, కంచిలి, వజ్రపుకొత్తూరు మండలాల్లో కలిపి సుమారు 278 కొబ్బరి మొక్కలు నేలకూలి దెబ్బతిన్నాయి. ఈ నష్టం వలన సుమారు వందలాది మంది రైతులు ప్రభావితమయ్యారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించిన అధికారులు, ప్రభావిత రైతులను ఆదుకునేందుకు తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. నష్టపోయిన రైతులు త్వరలో పరిహారం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉద్యానవన శాఖాధికారి వరప్రసాద్ తెలిపారు. రైతులు అధైర్యపడకుండా, తదుపరి సహాయం కోసం స్థానిక ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.



## కానరాని కళాశాల రహదారి ట్రాఫిక్ సమస్య..!

**- ఇరువైపులా పెరిగిన ఆక్రమణలు**

**- భారీ వాహనాలతో ఇక్కట్లు**

**- చేతులెత్తేసిన పోలీస్ పంచాయతీ అధికారులు**

**- ట్రాఫిక్ సమస్యతో విసుగిపోతున్న పట్టణ ప్రజలు**

**నరసన్నపేట, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కళాశాల రహదారి ప్రయాణం నిత్య నరకముగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అవుతుందని, అధికారులు నిర్లక్ష్యం వల్ల సమస్య రోజురోజుకీ పెరుగుతుందని, ట్రాఫిక్ సమస్యపై పోలీస్ పంచాయతీ అధికారులు పూర్తిగా స్పందించడం లేదనే భావన పట్టణ ప్రజల్లో వ్యక్తం అవుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరగడం, భారీ వాహనాల ప్రవేశంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ పెరుగుతుంది. ఆక్రమణలు నిరోధించవలసిన గ్రామపంచాయతీ అధికారులు ఆక్రమణదారులకు సహకరిస్తూ ముందుకు సాగుతున్నారు. ట్రాఫిక్ నిరోధించవలసిన పోలీసులు ఈ సమస్యపై దృష్టి సారించడం లేదని స్థానికులు తెలియజేశారు. కళాశాల రహదారి అభివృద్ధిపై నాయకులు మాటలే గాని చేతలు కానరావడం లేదని, దానివల్ల కళాశాల రహదారి సమస్య రోజురోజుకీ జటిలమవుతుందని, కళాశాల రహదారిలోని ఆక్రమణలు తొలగించి, బజార్ పునర్ నిర్మాణ పనులు చేపట్టాలని వ్యాపారులు ప్రజలు కోరుకుంటున్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలోని రాజుల చెరువు అభివృద్ధి ఉట్టి మాటలు గానే మిగిలిపోయిందని, అధికారంలో ఎవరున్నా రాజుల చెరువు అభివృద్ధి మాటలకే పరిమితం అవుతుందని, ఓటు బ్యాంకు రాజకీయాలతో ఎటువంటి చర్యలు చేపట్టేందుకు ముందుకు రావడంలేదని, రాజుల చెరువు అభివృద్ధి కంటే ఆక్రమణలకే అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు సహకరిస్తున్నారని పట్టణ ప్రజలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి కళాశాల రహదారి అభివృద్ధిపై, రాజుల చెరువు చుట్టూరా పెరిగిపోతున్న ఆక్రమణలపై దృష్టి సారించాలని సోషల్ మీడియా వేదికగా పట్టణ ప్రజలు, మార్కెట్ వ్యాపారులు వ్యాఖ్యానిస్తున్నారు.



# ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా ఆర్.ఆర్.బి, గ్రూప్-డి అభ్యర్థులకు ఆఖరి సిబిటి మాక్ టెస్ట్

**- గ్రూప్-డి అభ్యర్థులకు సువర్ణావకాశం.. మాక్ టెస్ట్ తో మంచి స్కోరింగ్ కు అవకాశం**

**- మెయిన్ ఎగ్జామ్ కు తీసిపోని స్థాయిలో మాక్ టెస్ట్**

**- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు**

**- గ్రూప్ డి పరీక్షకు సమయం సమీపిస్తుండటంతో మాక్ టెస్ట్ కు పెరుగుతున్న ఆదరణ**

**- గ్రూప్-డి పరీక్షకు ఆఖరి మాక్ టెస్ట్ అంటూ స్పష్టం చేసిన నిర్వాహకులు, ఇప్పటికే వెల్లువలా రిజిస్ట్రేషన్లు**

**- శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల నుండి ఆసక్తి చూపిస్తున్న నిరుద్యోగులు**

శ్రీకాకుళం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఎర్రన్న విద్యా సంకల్పం" లో భాగంగా ఉద్యోగార్థులకు ఉపయోగపడేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సన్నద్ధం అయ్యే దిశగా ఇవి ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్.ఆర్.బి, గ్రూప్ - డి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు వీలుగా రెండు మాక్ టెస్టులు, శిక్షణ తరగతులు ఇలా ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారు. తొలుత శ్రీకాకుళం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు భావించినప్పటికీ.. మిగిలిన ప్రాంతాల నుండి ఉద్యోగార్థులు కోరిక మేరకు పరీక్ష పరిధిని విస్తరించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీకాకుళం తో పాటుగా విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాల నుండి పాల్గొన్న విద్యార్థులు పరీక్షను రాసి.. సంతృప్తిని, భవిష్యత్ పరీక్షలకు సన్నద్ధతను వ్యక్తం చేశారు. అయితే గ్రూప్-డి ప్రధాన పరీక్షకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆఖరి మాక్ టెస్ట్ కు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదివరకే రెండు మాక్ టెస్టులను నిర్వహించగా విశేషంగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ జరుగుతూ ఉండటం, ప్రశ్నాపత్రం కూడా నిపుణులతో రూపొందించి మంచి మార్కుల సాధనకు ఉపయోగపడుతూ ఉండటంతో ఎర్రన్న విద్యా సంకల్పం మాక్ టెస్ట్ లకు విశేష స్పందన లభిస్తోంది. కాగా ఇదే పరీక్షకు కొనసాగింపుగా నవంబర్ రెండవ తేదీన మరో మాక్ టెస్ట్ ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ లు బుధవారం నాడు నిర్వాహకులు విడుదల చేశారు. నవంబర్ 2వ తేదీ ఆదివారం నాడు ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం శ్రీకాకుళం నగరంలోని ఉమెన్స్ కళాశాల రోడ్ దరిలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మాక్ టెస్ట్ రిజిస్ట్రేషన్ లింక్



%ప్రైజూం://ఙుఋ.ఎజంంతీఊఝఎబత్రీఖఎ.శ్రీఊజవ/తీవన్రఙఅవతీ% ద్వారా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు పరీక్ష రోజు ఉదయం పది గంటలకు హాజరు కావాలని కోరారు. గతంలో రిజిస్టర్ చేసుకున్నా సరే.. మరోసారి రిజిస్టర్ అయి హాల్ టికెట్ ను పొందాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి ఈ మాక్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర వాసులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# మహిళా భద్రతే శక్తి యాప్ లక్ష్యం



**శ్రీకాకుళం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హోమ్ మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం, శ్రీకాకుళం సూపరెండెంట్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ పై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండడమే కాకుండా తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని శక్తి టీం టు ఇన్చార్జ్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, పిసి మోహన్రావు దుర్గారావు లు అన్నారు శక్తి యాప్ పై అవగాహనలో భాగంగా బుధవారం ఆమదాలవలస మున్సిపాలిటీ చింతాడ, పాత ఆమదాలవలస మహిళలకు లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయడం దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని నివారించాలని దానికోసం ఈ యాప్ తప్పనిసరిగా మీ సెల్ ఫోన్ లో ఉండాలని అలాగే సమాజంలో ఆన్లైన్ మోసగాళ్లు ఎక్కువయ్యారని గిఫ్టులు పేరుతో లాటరీ పేరుతో మిమ్మల్ని నమ్మబలికి మీ ఫోన్ కి వచ్చే ఓటీపీలు చెప్పమంటూ ,బ్యాంకు అధికారులము అంటూ మోసగించేందుకు, మీ ఖాతాల్లో ఉన్న నగదు దోచుకునేందుకు తప్పుడు ఫోన్లు రావడంపై జాగ్రత్త వహించాలని సూచించారు ఎటువంటి ఓటీపీలు ఎవరికి చెప్పరాదని చెప్పారు . మరికొందరు ఆన్లైన్ మోసగాళ్లు బంధువులు జైల్లో ఉన్నారని, ఏసీబీ వాళ్ళమంటూ ఫోన్ చేసి బెదిరించి డబ్బులు చెల్లిస్తే విడిచిపెడతామంటూ ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని,అలాగే అనవసరమైన వెబ్సైట్లు , లింక్స్ క్లిక్ చేయవద్దని అవగాహన కల్పించారు మత్తు పదార్థాలు గంజాయి, గుట్కా వంటి మత్తు పానీయాలు జోలికి యూత్ వెళ్లరాదని హెచ్చరించారు వాటి వల్ల అనేక రకమైన అనర్థాలు వస్తాయని అవగాహన కల్పించారు అలాగే మీరు మీ గ్రామ పరిధిలో ఎటువంటి అవాంఛిత సంఘటనలు, ఇల్లీగల్ ఆక్టివిటీస్ జరిగిన తక్షణమే ఈ శక్తియాప్ ద్వారా గాని, వన్ వన్ టు ద్వారా గాని పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా ఆ స్కూల్ మహిళటీచర్స్ లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి టోల్ ఫ్రీ నెంబర్స్ 112, 10 98, 181, 19 30 ,1972, 101 వంటి అత్యాసర నెంబర్లు పిల్లలకు తెలియజేశారు మహిళలు,పిల్లలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు పై నెంబర్లకు ఫోన్ చేస్తే బాధితులు ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు అలాగే బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని అటువంటి వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు తప్పిపోయిన వారి సమాచారం అలాగే మానవ అక్రమ రవాణా జరిగితే సంబంధిత వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ సందర్భంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు ఈ శక్తి యాప్ మహిళలకు,పిల్లలకు రక్షణగా ఈ యాప్ ఉంటుందని అందరూ వినియోగించుకోవాలని క్లుప్తంగా తెలియజేశారు

# ప్రత్యామ్నయంగా పాఠశాల నిర్వాహణ



**డుంబ్రిగుడ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** వంతార్ల గ్రామంలో పాఠశాల భవనం నేలమట్టమైందని, ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు కొనసాగించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి-2 జి గెన్ను తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో బుధవారం ఉదయం పాఠశాల భవనం నేలమట్టమైన ఘటనను ఆయన పరిశీలించారు. ఆ గ్రామస్థులతో మాట్లాడ్లారు. చిన్నారుల విద్యా ప్రగతికి ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. నూతన పాఠశాల భవనాన్ని కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదికను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# తగ్గని ఉద్ధృతి నేలమట్టమైన పాఠశాల భవనాలు

## - ఒంటిపాక కాజ్వే ఉద్ధృతితో నిలిచిన 104 సేవలు

**డుంబ్రిగుడ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో మొంథా తుపాను ప్రభావంతో ప్రభుత్వ, గిరిజనుల నివాస గృహాల ఆస్తులు ధ్వంసమయ్యాయి. రెండు రోజులుగా తెరిపినివ్వ తుపానుతో గిరిజనులు బయట ప్రపంచానికి దూరంగా ఉండాల్సిన దుస్థితి నెలకొంది. పోతంగి పంచాయతీ వంతార్లలోని పాఠశాల భవనం నేలమట్టంకాగ, తుంద్రుంగుడ పాఠశాల భవనంలోని స్లాబు పెచ్చులూడిపోయాయి. డుంబ్రిగుడ గ్రామానికి చెందిన కూడ, చామంతి అనే గిరిజనురాలి పెంకుటిల్లు దెబ్బతినగా, సాగరివలస గ్రామానికి



చెందిన వంతాల గోపినాథ్ అనే గిరిజనుడి రేకిల్లుపై జీలుగ చెట్టుపడి ధ్వంసమయ్యింది. కించుమండ సంతబయలులో జరగాల్సిన సంత బోసిపోయింది. కొర్రా ప్రధాన రహదారిలో ఒంటిపాక కాజ్వే ఉద్ధృతితో కొర్రాలో నిర్వహించాల్సిన 104వైద్య శిబిరానికి వైద్యాధికారితోపాటు సిబ్బంది వాహనంతో వెనుదిరాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కితలంగి, చాపరాయి, చంపపాట్టి గెడ్డల ఉద్ధృతితో అవతలి గ్రామాల గిరిజనులకు రాకపోకలు నిలిచిపోయాయి.

# రాళ్ల గెడ్డ గ్రామంలో ఇంటిపై కూలిన చింత చెట్టు

## - దెబ్బతిన్న ఇంటిపై కప్పు రేకులు



**చింతపల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన (మొంథా తుఫాన్) ప్రభావం తో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఈదురు గాలుల నేపథ్యంలో మండలంలోని బలపం పంచాయితీ రాళ్లగెడ్డ గ్రామంలో చింత చెట్టు కూలింది. గ్రామంలోని గెమ్మెలి సన్యాసిరావు కు చెందిన గృహంపై చెట్టు కూడడంతో ఇంటి పై కప్పు రేకులు ధ్వంసం అయ్యాయి. చింత చెట్టు పూర్తిగా కాపు తో ఉండడం వలన ఆ బరువుకు చెట్టు ఇంటిపై ఒరిగింది. దీంతో గ్రామంలోని పిల్లలు చింతకాయలు ఏరుకునేందుకు ఎగబడ్డారు.

# ప్రభుత్వం ఆదుకోవాలి

## : ఎంపీపీ ఈశ్వరి

**డుంబ్రిగుడ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మొంథా తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ ఈశ్వరి డిమాండ్ చేశారు. తుపాను ప్రభావంతో మండల వ్యాప్తంగా గిరిజన కుటుంబాల నివాస గృహాలు నేలమట్టమయ్యాన్నారు. గృహాలను మంజూరు చేసి బాధిత కుటుంబాలకు సొంతింటి సకారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో పంటలు దెబ్బతిని గిరిజనులు



నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# యాచకులకు ఏపీఎస్ అన్నదానం

**అరకులోయ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో ఆకలితో అలమటిస్తున్న యాచకులకు ఆదివాసీ పరిరక్షణ సమితి (ఏపీఎస్) అక్కున చేర్చుకుంది. మొంథా తుఫాను దృష్ట్యా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రధాన రహదారులపై నిరీక్షిస్తూ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని యాచకులు,నిరాశ్రయులు ఎదురు చూస్తుండడాన్ని గమనించిన ఆదివాసి పరిరక్షణ సమితి (ఏపీఎస్)



వ్యవస్థాపకుడు చట్టు.మోహన్,ఏపీఎస్ కార్య నిర్వాహక సభ్యులు చలించిపోయారు.ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో యాచకులు, నిరాశ్రయులను ఆదుకోవాలని భావించి బుధవారం ఆహార పొట్లాలు అందజేశారు.ఈ విపత్కర సమయంలో యాచకులు,నిరాశ్రయులకు అన్నదానం చేసి ఏపీఎస్ అధ్యక్షుడు, సభ్యులు, యువత పలువురి నుంచి అభినందనలు అందుకున్నారు.ప్రకృతి విలయతాండవం చేసినప్పుడల్లా మేమున్నామంటూ ఆదివాసి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చట్టు. మోహన్ ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాలు, యాచకులు,నిరాశ్రయులకు చేయూతనివ్వడం హర్షణీయమని గిరిజన ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛంద సేవా సంస్థల కార్యనిర్వాహకులు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పేర్కొన్నారు.

# గిరిజన రైతులకు పరిహారం చెల్లించాలి

## : బాలదేవ్



**అరకులోయ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన గిరిజన రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ కోరారు.అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన దొర వలస,గొందివలస,తుడుం తదితర గిరిజన గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ విలేకరులతో మాట్లాడుతూ గిరిజన రైతాంగం కాయకష్టం చేసి పండించిన పంటలను తుఫాను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.భారీ వర్షాల కారణంగా గిరిజన రైతులకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు, గిరిజన రైతులు మల్లన్న, సుబ్బారావు,రాజు, అప్పారావు రాంబాబు,దాసు, అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్ధనపుట్ గడ్డ పొంగడంతో రాకపోకల బందు



**పెదబయలు, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దకోడపల్లి పంచాయితీ పర్దాన ఫుట్ గడ్డ తుపాను దాటికి వంతెన పై నుండి వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో విషయం తెలుసుకున్న పెదబయల్ ఎస్సై కొల్లి రమణ హుటా హుటిన వెళ్లి పరదాన ఫుట్ గడ్డను పరిశీలించి ప్రమాదకరంగా వర్ధ ఉధృప్తి ప్రవహిస్తుండడంతో రహదారికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి బారికేడ్లు వేసి రహదారి రాకపోకలకు బందు చేశారు. తుఫాను వరద తగ్గేవరకు వంతెన పై రాకపోకలు సాధించవద్దని పాదచారులకు చెప్పాలని పరదానిపుట్టు జి ముంచంగిపుట్టు ప్రజలకు ఎస్సైసూచించారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**– డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి**

**విశాఖపట్నం, అక్టోబర్ 29 మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, , మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డీఐజీ ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం, రైవాడ జలాశయం పరిసర ప్రాంతాలు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని బహుదా నది పరివాహక గ్రామాలు, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలు ముంపు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి, తుఫాన్ హెచ్చరికలు, వాతావరణ సూచనలు గమనించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. డీఐజీ సంబంధిత జిల్లా పోలీస్ అధికారులు, రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీ మరియు విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. రైవాడ జలాశయంలో నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక అధికారులు, పోలీసులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. బహుదా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




**– అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలు**

కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా

1. చత్రపల్లి గ్రామం (జి.కె. వీధి మండలం),
2. పులుసు మామిడి గ్రామం (అనంతగిరి పంచాయతీ పరిధి),
3. మాధిగమల్లు గ్రామం (గుమ్మరేవుల పంచాయతీ – సీలేరు పోలీస్ స్టేషన్ పరిధి) ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డీఐజీ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ – "ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ భద్రతా సూచనలు పాటించాలి. అవసరం లేకుండా బయటకు వెళ్లరాదు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజల సేవలో సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు.

## నేలకొరిగిన పంటను పరిశీలిస్తున్న పి ఎస్ సి ఎస్ చైర్మన్



**పెద బయలు, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో తుపాను కారణంగా నష్టం వాటిల్లిన వరి పంటను పిఏ సిఎస్ చైర్మన్ నారంజీ ప్రసాద్ రావు పరిశీలించారు. బుధవారం లక్ష్మీపేట పంచాయతీ కిలు మూలు గ్రామంలో పర్యటించి తుపాను దాటికి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. తుపాను కారణంగా నష్టం వాటిన వ్యవసాయ పంటలను పరిశీలించి జాబితా తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతానని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు మరి చెట్టు అప్పలనాయుడు, పి సా కమిటీ మెంబర్ వెంకట్రావు వార్డు మెంబర్ , బొంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో బోసిపోయిన చింతపల్లి వారపు సంత



చింతపల్లి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణం గా గడచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యం లో వారపు సంతలు వెల వెల బోతున్నాయి. తుఫాను కారణంగా వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో వ్యాపారులే గాక స్థానిక ప్రజలు సైతం గృహాలు, గ్రామాలను వీడి బయటకు వెళ్లేందు కు సాహసించని కారణంగా వారపు సంతలు వెల వెల బోతున్నాయి. ఈ నేపథ్యంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారి లోని తురబాడ వంతెనపై ప్రమాద భరితంగా నీరు ప్రవహించ డంతోపాటు, కొండ రహదారిలో బండరాళ్లు దొర్లి రహదారిపై పడుతుండడంతో అధికారులు అప్రమత్తమై వాహనాల రాకపో కలను నిలిపివేసిన కారణంగా బుధవారం చింతపల్లి వారపు సంత అటు ప్రజలు, ఇటు వ్యాపారులు రాక బోసిపోయింది. ఇదే విధంగా వర్షాలు కురిస్తే రాబోవు రోజుల్లోనూ మన్యంలో వారపు సంతలు జరగక ప్రజలు నిత్యవసర సరుకులు, అత్యవసర సేవలు పొందేందుకు ఇబ్బందులు తప్పేటట్లు లేవని ఈ ప్రాంతీయులు అంటున్నారు..

## శ్రీరామ్ నగర్ కు తుఫాన్ తెచ్చిన కష్టం

**: స్పందించిన కూటమి నేతలు**



**భోగాపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** తుఫాన్ సృష్టించిన బీభత్సానికి గోస్తనినది వరద ప్రవాహం పోటెత్తింది. ఈ క్రమంలో భోగాపురం మండలం గుడివాడ పంచాయతీ శ్రీరామ్ నగర్ కాలనీ వద్ద గోస్తని గట్టు విరిగిపోవడంతో కాలనీలోకి నీరు ఉదృతంగా ప్రవహించింది. గ్రామంలో ఉన్న ప్రజలంతా అప్రమత్తమై లోతట్టు ప్రాంతాన్ని వీడి బయటకు వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హుటాహుటిన ఆయా ప్రాంతాన్ని పరిశీలించి సత్వర చర్యలపై అధికారులతో మాట్లాడారు. తుఫాను మరింత ఉధృతమైతే నీటి తాకిడి ఎక్కువగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులను సమన్వయ పరిచి పలు సూచనలు సలహాలు అందించారు.

## రైతుల గుండె కోతను మిగిల్చిన వరి పంట

**– నీటిలో నానుతున్న వరి కంకులు**



**పూసపాటిరేగ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** ముంతా తుఫాను వరి రైతులను నట్టేట ముంచినట్లయితే. గత మూడు రోజులుగా భారీ ఈదురు గాలులతో కూడిన కొండపోత వర్షం పడడంతో వరదల ఉధృతికి వరి పంటలు మడులలో నీట మునిగి చేతికందాల్సిన పంట అందకుండా పోయిందంటూ రైతులు ఘోషిస్తున్నారు. నారు మడుల నుంచి వరి పంట పక్వానికి వచ్చేవరకు ఎంతో పెట్టుబడి పెట్టి పంటను కంటికి రెప్పలా చూసుకున్న రైతులు పంటలు చేతికందాల్సిన సమయంలో వరుణుడు ప్రకోనికి పండించే పంటలంతా వరదలకు తడిసి ముద్దమడడంతో పండించిన పంట అంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందంటూ బూడిద పాలయ్యిందంటూ రైతులు కన్నీరు మున్నేరు అవుతున్నారు. ముఖ్యంగా కుమిలి, రెల్లివలస క్షేత్రస్థాయి లో వందలాది ఎకరాల్లో వేసిన వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందంటూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తుఫాన్ కు తీవ్రంగా నష్టపోయిన వరి పంటలను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లంబసింగి – నర్సీపట్నం ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం

**– తుఫాను ప్రభావంతో విరిగిపడిన కొండ చరియలు**

**– వంతెనలపై ప్రమాదబరితంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు**



**చింతపల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణం గా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో చింతపల్లి నుండి నర్సీపట్నం ప్రధాన రహదారికి కొండచరియలు (బండరాళ్లు) విరిగి పడి బండరాళ్లు దొర్లి రావడం, అదే క్రమంలో వర్షాల కారణంగా తురబాడ వంతెన పై నీరు ప్రవహిస్తుండ డంతో ప్రధాన రహదారి లో వాహనా ల రాకపోకలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు లంబసింగి కొండ రహదారిలో పెద్ద ఎత్తున కొండరాళ్ళు రహదారిపై పడడంతో పాటు తురబాడ వంతెన వద్ద ప్రమాద స్థాయిలో నీరు చేరి వంతెన పైనుండి ప్రవహిస్తున్న నేపథ్యంలో వాహనాలేవీ తిరగలేని పరిస్థితి నెలకొంది. అటు వాహనాలు అటు, ఇటు వాహనాలు ఇటు అన్న చందంగా పరిస్థితి తయా రయింది. కొండవాలు నుండి దూసుకొస్తున్న జలప్రళయానికి తురబాడ గెడ్డ వంతెన పై సుమారు నాలుగు నుండి ఐదు అడుగులు ఎత్తు నీరు ప్రవహిస్తున్నట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ క్రమంలో చింతపల్లి – నర్సీప ట్నం ప్రధాన రహదారి లో వాహనాలు తిరగలేని పరిస్థితి (లంబసింగి కొండ రహదారి) నెలకొంది. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగేవి. తుఫాను ప్రభావంతో ఏర్పడిన ఈ విపత్కర పరిణామంతో బుధ వారం పూర్తిస్థాయిలో వాహనా ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికు లే గాక వారపు సంతలకు వెళ్లే నర్సీపట్నం వ్యాపారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే క్రమంలో పలుచోట్ల రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి

## శుద్ధ జలము సరఫరా చేయండి

**– అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి**

**– జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర రెడ్డి**



**తె ర్లాం, అక్టోబరు 29, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో శుద్ధ జలము సరఫరా చేయాలని అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర రెడ్డి అన్నారు. బుధవారం గంగన్నపాడు గ్రామాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనలో భాగంగా గంగన్నపాడు గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో నర్సిపల్లి వారి బంద చెరువు ఓవర్ ఫ్లో కావడంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో నీటి ప్రవాహం కొనసాగుతుండటం గమనించి ఇరిగేషన్ ఏ. ఇ. తో మాట్లాడి తక్షణం నీటి ప్రవాహం పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎవరూ ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి మట్టం పెరిగిన ప్రాంతాల ప్రజలు అవసరమైతే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.ఇప్పటికే ప్రమాదకరం గా ఉన్న ప్రాంతాల్లోని నాలుగు కుటుంబాల ను అధికారులు సురక్షిత%శీ% గా పునరావాస కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. నవంబరు నెల రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిన తర్వాతనే ఆయా కుటుంబాలను తిరిగి తమ ఇళ్లకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ గ్రామ పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు అదేవిధంగా భరత్ అనే నేను తగ్గిన తరువాత గ్రామంలోని బోర్లు హ్యాండ్ పంపులు నీటి ట్యాంకర్లలోనే త్రాగునీటిని పరీక్షించి మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలని అప్పటివరకు వాటర్ ట్యాంకర్ ద్వారా శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. తుఫాన్ అనంతరం వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున గ్రామములో సేనటేషన్ పనులు వేగవంతం చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు .ఈ పర్యటనలో అతని వెంట బొబ్బిలి ఆర్డిఓ రామ్మోహన్రావు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో రేగి రాంబాబు ఇరిగేషన్ ఏఇ ప్రవీణ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు తన అ నధికారులు పాల్గొన్నారు.

# సహజసిద్ధంగా పార్కును తీర్చిదిద్దాలి



- ఐటీడీఏ పార్కును సందర్శించిన జేసీ
- తోటపల్లి ప్రాజెక్టు డిఈఈ రఘునాథనాయుడు

గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: తోటపల్లి ఉద్యానవనాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకృతి సిద్ధమైన వాతావరణం మధ్య వెదురుతో చేసిన వస్తువులు, గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా కళాకృతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలోని తోటపల్లి ఉద్యానవనాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి జేసీ బుధవారం సందర్శించారు. పార్కు అభివృద్ధితో పాటు పర్యాటకులను ఆకర్షించేలా పార్కును తీర్చిదిద్దాలని పలు సూచనలు, మార్గదర్శకాలను జారీచేశారు. ఈ సందర్భంగా జేసీ నీరు పారే కాలువ వద్ద పర్యాటకులను ఆకర్షించడానికి పెడల్ బోట్లను ఏర్పాటుచేసేందుకు గల అవకాశాలను పరిశీలించి, ఏర్పాటు చేసేలా ప్రయత్నించాలని ఆదేశిం చారు. జలవనరుల శాఖతో కలిసి ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్‌ను ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచిం చారు. స్లూయిస్ నుంచి వచ్చే వాటర్‌ను ఈ ఫామ్ పాండ్‌లోకి మళ్లించి, ఆ నీటిలో బోట్లు నడపడానికి ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. తోటపల్లి ప్రాంతాన్ని మరింత ఎక్కువ ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన వనరుల సదుపాయాలను గుర్తించి ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యానవనంలో దాదాపు అన్ని చోట్లా సహజ సిద్ధమైన వాతావరణం ఉండేలా చూడాలని, ముఖ్యంగా వెదురుతో చేసిన వస్తువులు, గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా కళాకృతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈపర్యటనలో ఏపీఓ ఏ.మురళీధర్, తోటపల్లి ప్రాజెక్టు డీఈఈ తంగుడు రఘునాథనాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీడీ రెడ్డి సురేష్ నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీట మునిగిన అంగన్వాడీ కేంద్రం ను దర్శించిన వైసిపి నాయకులు



ఆనందపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ బుధవారం మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యం లో గత రెండు రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గొట్టిపల్లి పంచాయతీ లో గలకల్లాలు లో ఉన్న అంగన్వాడీ కేంద్రం నీటి మునిగి పోయిందని విషయం తెలుసుకున్న పంచాయతీ నాయకులు అంగన్వాడీ కేంద్రం దర్శించడంతో పాటు గొట్టిపల్లి పంచాయతీ సాయి బాబా గుడి వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ మునిగిపోవడం తో అక్కడ కి వెళ్ళి సమస్యను పరిష్కారం చేసారు.అనంతరం వర్షాలు పడే ప్రతీ సారీ అంగన్వాడీ కేంద్రం నీట మునిగి పోవడం జరుగుతుంది సమస్య మరల పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని వర్షపు నీరు భయటకు పోయే విధంగా మండల పరిషత్ నిదులు ద్వారా పైపు లైన్ నిర్మాణం చేపట్టాలని యంపిపి తండ్రిగారిని ని స్థానిక నాయకులు కోరారు.

# రొమ్ము క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి



విశాఖపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: ప్రాణాంతకమైన రొమ్ము క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ హెచ్చరించారు. ప్రతి ఏటా అక్టోబర్లో రొమ్ము క్యాన్సర్ మాసోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం ఏవీఎన్ కళాశాల ఎదురుగా ఉన్న చైతన్య స్రవంతి కార్యాలయంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ రొమ్ముల్లో వస్తున్న మార్పులు, కణితలు,రక్తస్రావం జరుగుతున్న సందర్భంలో మహిళలు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. మొదటి రెండు దశల్లో రొమ్ము క్యాన్సర్ ను నివారించవచ్చని ఆ తర్వాత రెండు దశల్లో ప్రాణాల మీదకు తెచ్చుకోవల్సి ఉంటుందని అన్నారు. ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ తో మహిళలు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలోనే రొమ్ము క్యాన్సర్ పై మహిళల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. 35ఏళ్ళు దాటిన మహిళలు ప్రతీ నెల రొమ్ములను పరీక్షించుకోవాలని ఏమాత్రం అనుమానం వచ్చినా వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు జరుపుకోవాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్ పట్ల చైతన్య స్రవంతి నిత్యం మహిళల్లో అవగాహన కల్పిస్తూనే ఉందని షిరీన్ రహమాన్ తెలిపారు.ఈ శిబిరానికి మొంథా తుఫాన్ ను సైతం లెక్క చేయకుండా మహిళలు పింకు చీరలు ధరించి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తర్లువాడ పంచాయతీ లో తాసిల్దార్ శ్రీనుబాబు పర్యటన



ఆనందపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీలో బుధవారం మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో గత 3 రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ లో జరిగిన నష్టం పై నివేదిక కోసం పంచాయతీ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు ,మండల తాసిల్దార్ శ్రీనుబాబు పర్యటించారు. భారీ గా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళు,కొట్టుకుపోయిన గెడ్డ ను పలు విషయాలను సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తాసిల్దార్ శ్రీనుబాబు ,టీడీపీ పార్టీ అధ్యక్షులు తాత్రాజు అప్పారావు,జనసేన జిల్లా సెక్రటరీ మజ్జి శ్రీను, బంకు రాజు చేతులు మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ పర్యటన లో తాసిల్దార్ శ్రీను బాబు,సర్పంచ్ బి ఆర్ బి నాయుడు,ఆనందపురం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తాత్రాజు అప్పారావు, జనసేన జిల్లా సెక్రటరీ మజ్జి శ్రీను ,బంకు రాజు,స్కూల్ కమిటీ చైర్మన్ రాంబాబు,జనసేన నాయకులు ,వార్డు సభ్యులు కోరాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ తర్వాత ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

- మండల ప్రత్యేక అధికారిణి కె జ్ఞానవేణ



పద్మనాభం,అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ తరువాత కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మండల ప్రత్యేక అధికారిణి కె జ్ఞానవేణి ఆదేశించారు. బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వివిధ శాఖల అధికారులతో తుఫాను అనంతరము తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత తుఫాను వల్ల మండలం మొత్తం 15 ఎకరాల్లో వరి పంట 18 హెక్టార్లలో ఉద్యానవన పంటలు తుఫానుకు నష్టం వాటిల్లిందని గుర్తించినట్లు తెలిపారు అలాగే బీదలవలస మద్ది పొట్నూరు చిన్నాపురం గ్రామాల్లో డ్రె న్లు సక్రమంగా లేకపోవడం వల్ల గ్రామ ప్రధాన రహదారులపై వర్షంనీరు పొంగిపొర్లిందని, వీటిని నివారించేందుకు జెసిపిలు సహాయంతో తక్షణ చర్యలు చేపట్టి వరద నీరు మళ్లించి రాపిక్ అంతరాయం లేకుండా చూసామన్నారు అలాగే పాండ్రంగి గోస్తనీ కాజ్వే పై న, మద్ది సమీపంలో పల్లి గడ్డ వంతెని పైన, పొట్నూరు సూకానంకి కాజ్ వే పైన వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలు రాకపోకలు సాగించుకుంటా ఉండేందుకు ప్రత్యేక గస్తీని ఏర్పాటు చేశామన్నారు. చిన్నాపురం జంక్షన్ లో ఆక్రమంలో అధికంగా ఉండటం వలన తుఫాను సమయాల్లో వరద నీరు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండి ప్రధాన రహదారిపైనీరు ప్రవహిస్తుందని. దీనికి శాశ్వత పరిష్కారం కోసం అధికారులు దక్షిణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పాండ్రంగి పంచాయతీ పరిధిలోగల బి బి జి లేఅవుట్ యాజమాన్యం పంట కాలవలు సైతం ఆక్రమించి లేఔట్ వేయడం వల్ల వర్షపు నీరు బయటకు ప్రవహించడానికి అవకాశం లేక ప్రతి తుఫాను సమయాల్లోనూ వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునువిపోయి రైతులకు అపార నష్టం కలుగుతుందని దీన్ని శాశ్వత పరిష్కారం చేసేందుకు రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న ప్రధాన రహదారులు ప్రస్తుత తుఫానుకు పూర్తిగా దెబ్బతున్నాయని వీటిని 25 లక్షల రూపాయలు వెచ్చించి నెల రోజుల్లో పునర్నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు అలాగే గంధవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద నిర్మాణ దశలో ఉన్న వంతెన అసంపూర్తిగా ఉండిపోవడం వలన తుఫాను సమయంలో గ్రామస్తులు రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఈ వంతెన పనులను తక్షణమే ప్రారంభించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామంలో మనము 22 పంచాయతీ పరిధిలోని వివిధ రూపాలలో సుమారు 30 లక్షల మేరకు తుపాను నష్టం సంభవించినట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కాకర ఆనందరావు, ఎంపీడీవో కె. రూపేష్, ఈ ఓ పి ఆర్ డి బి. వి. రమణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, వ్యవసాయ అధికారి ఎన్ వి చలం, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె లీలా ప్రసాద్, ఎం పి హెచ్ ఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఇల్లాపు జగన్



అనందపురం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీలో బుధ వారం మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రెండు రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ పంట పొలాలు మునిగిపోవడం తో విషయం తెలుసుకున్న రైతు (విశాఖ జిల్లా వైసిపి పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి) ఇల్లాపు వెంకట్ జగన్ పంట పొలాలు ను సందర్శించి పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. గొట్టిపల్లి పంచాయతీ రైతు తనతో పాటు తన కుటుంబీకులు మొంథా తుఫాన్ వలన తమ వరి పొలాలోకి వరద నీరు చేరి పంట పొలాలు నీటి మునిగి నష్టపోయాము మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని తమ గోడు ను వెల్లబుచ్చారు. ఈ విషయం ఇల్లాపు వెంకట్ జగన్ స్పందిస్తూ తాను కూడా ఒక రైతు బిడ్డనే అని,నాకు వరి పంట పొలాలు ఉన్నాయని ఈ మెంథాన్ తుఫాన్ ప్రభావం వలన నా పంటకు కూడా నష్టం వాటిల్లింది అని,ఇలా ఈ మెంథాన్ తుఫాన్ వలన ఆనందపురం మండలం లో అధికారులు అందించిన నివేదిక ప్రకారం సమూరు గా 100 ఎకరాలు వరి చేలు,అరటి తోటలు నీట మునిగి నష్టపోయాయని ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులు కు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు.

## చిల్లపేట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 2వ వార్డులోని చిల్లపేట చెరువును బుధవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. చిల్లపేట చెరువు నిండిపోవడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా 3 వ వార్డు భీమిలి బీచ్ రోడ్ లో కోతకు గురైన సముద్ర తీరం పరిశీలించి, ఆ ప్రాంతంలోని నివాసాలను సందర్శించారు. మత్స్యకార కుటుంబాలను పరామర్శించి, వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలో ఉండడానికి ఇబ్బంది పడుతున్న వారిని తుఫాను రక్షిత కేంద్రానికి తరలించాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, గంటా నూకరాజు, డి.ఎ.ఎన్. రాజు, గొలగాని.నరేంద్ర, కొప్పల రమేష్, గాడు అప్పలనాయుడు, వై.అనీల్ ప్రసాద్, తమ్మిన.సూరిబాబు, కొప్పల కృష్ణ, జీరు సత్యనారాయణ, పాసి త్రినాధ్, పొట్నూరు రాము, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు బృందం సభ్యులు



సీతానగరం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రం రాస్తాకుంటుబాయి శాస్త్ర వేత్తలు బృందం డాక్టర్ ధృవా, అమృత వీణ, ప్రవంతి విహారి మండలం లో వెంకటాపురం (అంటి పేట) . ఆర్ వెంకంపేట ను మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ తో కలిసి సందర్శించి వరి రైతులు కు యాజమాన్యం చర్యలు సూచనలు చేసారు. పంట కోసి గింజ గట్టిపడే దశలో ఉంటే పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి. నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనబడితే 5% ఉప్పు ద్రావణం (50 గ్రాముల స్ఫటిక ఉప్పు/ లీటరు నీటికి) చల్లాలి. ఇది మొలకల రంగు మార్పును తగ్గిస్తుంది. పిచకారి చెయ్యాలి అలాగే రంగు మారకుండా 2గ్రాములు సాఫ్ అనే మందు లీటరు నీటికి పిచకారి చెయ్యాలి. సుడి దోమ నివారణకుగాను సాఫ్ లేదా బుప్రోఫిజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 .5 గ్రా. లేదా ఇథోఫెన్ ప్రాక్స్ 2 .0 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ ం ఎథిప్రోల్ 0.25 గ్రా. లేదా ట్రిఫ్లూమేజొపైరి 0 .5 మి.లీ. లేదా పైమెట్రోజిన్ 0 .5 గ్రా. లేదా డైనోటేఫ్యురాన్ 0 .4 గ్రా. ఒక లీటరు నీటికి కలుపుకొని స్ప్రే చేసుకోవాలి. స్ప్రే చేసేటప్పుడు పాయలు తీసుకొని మొక్కల మొదళ్ళ భాగంలో మందు పడేలాగా పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శిధిలావస్థ పాఠశాల భవనంను ఇప్పటికైనా పరిశీలించారు

- తుఫాన్ వస్తే తప్ప శిధిల భవనాలు అధికారులకు గుర్తు రాలేదు
- కారివలస పాఠశాలకు కొత్త భవనం మంజూరు చేయాలి
- ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు డిమాండ్
- అధికారులకు శిధిల భవనం ఇప్పుడు గుర్తుకు వచ్చింది...
: ఎంపిటిసి సత్తిబాబు



గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: భారీ తుఫాన్ కారణంగా జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు మండల విద్యాశాఖ అధికారులకు శిధిలావస్థకు చేరుకున్న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలు గుర్తుకు వచ్చినట్టుంది. ఎంతవరకు ఆయా పంచాయితీల పరిధిలోని ప్రజాప్రతినిధులు పాఠశాల భవనాలు శిధిలావస్థకు చేరు కున్నాయి పట్టించుకోవాలని ఏ కరువు పెట్టిన ఇంతవరకు పట్టించు కోని మండల విద్యాశాఖ అధికారు లు ఎట్టకేలకు శిధిలావస్థకు చేరు కున్న పాఠశాల భవనాలు పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికలు పంపించేందుకు సిద్ధం చేస్తున్నారు. మండల విద్యాశాఖాధికారులకు దాదాపు సంవత్సరమున్నర నుంచి శిధిలావస్థకు చేరుకున్న చేరుకున్న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాల విషయంపై ప్రజా ప్రతినిధులు పలుమార్లు తెలియజేసి నప్పటికీ పట్టించుకోలేదు. అయితే ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా పాడయిన భవ నాలు తక్షణమే పరిశీలించి నివేదిక లు అందజేయాలని ఉన్నతాధికా రులు ఆదేశించడంతో ఆదరబాదరగా మంగళవారం పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఈనేపథ్యంలో మండలంలోని చిలకాం పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకుందని దీంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని గత సంవత్సరమున్నర నుంచి పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నేటి వరకు పట్టించు కోలేదని మండల పరిధిలోని నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవిషయమును జిల్లా విద్యాశాఖ అధి కారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కాలయాపన చేశారే తప్ప నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు తెలిపారు. ప్రస్తుతం భారీ తుఫాను రావడంతో ఉన్నతాధికారుల ఆదే శాలతో తీరిగ్గా మండల అధికారులు చూడదానికి వచ్చారని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రస్తుతం శిధిలావస్థ కు చేరుకున్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనమును తొలగించి కొత్త భవనమును నిర్మాణం చేపడితే విద్యార్థులు చదువు కునేందుకు ఇబ్బందులు తొలుగు తాయని ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుత్ శాఖ అప్రమత్తతో నిరంతర విద్యుత్ సరఫరా

- విద్యుత్ తీగలపై పడిన చెట్టు కొమ్మలు తక్షణమే తొలగింపు
- మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు
- విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు...ఏఈ శ్రీనివాసనాయుడు
- విద్యుత్ శాఖ అధికారుల పని తీరుపై ప్రశంసలు



గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: మండల విద్యుత్ శాఖ అధికారుల అప్రమత్తతో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉంది. ఆగ్నేయ బంగాళాఖా తంలో ఏర్పడిన తుఫాను కారణంగా విద్యుత్ శాఖ అధికారులు అప్రమ త్తతో మండలంలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టారు. గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఇటీవల సీతానగరం మండలం బూర్జ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రత్యా మ్నాయ విద్యుత్తు లైను ఏర్పాటు చేశారు. అయితే మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో బూర్జ గ్రామంకు వెళ్లే ప్రత్యామ్నాయ లైన్ పై చెట్టు కొమ్మ పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే చెట్టు కొమ్మ పడిన విషయంను తక్షణమే తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో విద్యుత్ తీగలపై పడిన చెట్టు కొమ్మలను తొలగించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో పరిస్థితిని సమీక్షిస్తున్న ఎంపీడీవో జి పైడితల్లి సూచనలు సలహాలు మేరకు విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విద్యుత్తు సరఫరాకు ఆటంకం లేకుండా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసునాయుడు ఆధ్వ ర్యంలో సిబ్బంది విధులు నిర్వహిం చారు. బూర్జ లైన్ లో విద్యుత్తు తీగలపై పడిన చెట్టు కొమ్మలను యుద్ధ ప్రాతిపదికన తొలగించడంతో కొద్దిసేపు మాత్రమే విద్యుత్ సర ఫరాకు ఆటంకం కలిగింది. దీంతో విద్యుత్ శాఖ అధికారుల పనితీరు పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఏఎస్ఐ ఝాన్సీబాయి ఆధ్వర్యంలో శక్తి టీం అప్రమత్తం చేశారు



పాలకొండ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో నాగావళి నదిలో నీటి ప్రవాహం పెరగటం వలన నాగావళి పరివాహక ప్రాంతాల ప్రజలను పాలకొండ శక్తి టీం ఏఎస్ఐ ఝాన్సీబాయి ఆధ్వర్యంలో అప్రమత్తం చేశారు. నది ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలెవరు అటువైపు వెళ్ళవద్దని, తుఫాన్ తీరం దాటిన తరుణంలో వర్షాలు తగ్గి క్రమంగా నది ఉధృతి తగ్గుతుందని అంతవరకు నది పరివాహక ప్రాంత ప్రజలు కొంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ శక్తి టీం సభ్యులు ప్రకృతంబా, ఏ.రాము, గణపతి, గణేష్, పాల్గొన్నారు.

## తుఫాన్ విధుల్లో శంబర సచివాలయ సిబ్బంది

- మైకు ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్న కార్యదర్శి గణేష్
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోముఖీ , సువర్ణముఖీ నదులు



మక్కువ, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: మండలంలో శంబర గ్రామ సచివాలయ కార్యదర్శి తో సహా సిబ్బంది మొంథా తుఫాన్ విధులను నిర్విరామంగా నిర్వర్తిస్తున్నారు. గ్రామస్తులను తుఫాను బారిన పడకుండా అప్రమత్తం చేస్తూ , ఆస్తి నష్టం , ప్రాణం ఇష్టం కలగకుండా చర్యలు చేపడుతూ నిరంతరం గ్రామంలో కార్యదర్శి గణేష్ తో సహా సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ మురళి తదితర సిబ్బంది సంచరించడం విశేషం. బుధవారం ఉదయం మైక్ ద్వారా గ్రామంలో తుఫాన్ ప్రభావం ఇంకా ఉందని ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. అంతేకాక పశువులు, మేకలు బయటికి వదలరాదని తెలిపారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమైనందు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యుత్ స్థంభాలను తాకరాదని, చెట్ల కింద ఉండరాదని గ్రామంలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాన్ ప్రభావం కారణంగా అధికారుల ఆదేశాల శిరసాహిస్తూ , రాత్రింబవళ్లు సచివాలయంలోని ప్రజలకు అందుబాటులో ఉంటు, అధికారుల సూచనల పాటిస్తూ తుఫానులో తమ సేవలను గ్రామ ప్రజలకు అందించడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇదిలా ఉండగా.. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోముఖీ, సువర్ణముఖి నధులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కవిరిపల్లి వద్ద గోముఖీ నది కాజ్ వే పై నుండి పొంగు ప్రవహించడంతో గడచిన రెండురోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు మండల కేంద్రమైన మక్కువ చేరుకునేందుకు ఇబ్బందిగా పడుతున్నారు.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహణ

- డాక్టర్ తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహణ
- ముందస్తు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలు నిర్వహణ



గరుగుబిల్లి, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు కారణంగా గ్రామ పంచాయతీల పరిధిలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబి రాలను నిర్వహించడం జరుగుతుం దని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది బుధవారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను అందజేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ తుఫాను కారణంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో త్రాగు నీరు కలుషితమైందని ఈమేరకు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్య సిబ్బంది సూచించ దం జరిగిందన్నారు. అలాగే ఎటు వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శివ్వాం ,గొట్టివలస ,పెద్దూరు, రావు పల్లి, ఉద్దవోలు, చినగుడబ ,పెదగు డబ, రాయిందొరవలస తదితర గ్రామాల్లో స్థానిక వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఏ గ్రామంలోనైనా వ్యాధులు ప్రబలిన ఎడల తక్షణమే వైద్య సిబ్బందికి సమాచారం అందించిన వెంటనే వైద్య శిబిరమును ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని వైద్యాధికారి డాక్టర్ తిరు మలప్రసాద్ తెలిపారు. అదే విధంగా గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని ఇప్పటికే తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.